Reg. No. 1118. 31882 విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA. MADRAS Monday. 27-12-1943 No. 225

హిందువుల బలహీనత కాంగ్రెసును దుర్బలపరచును

రాజకీయ ఖైదీలను విడుదల చేసి జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలెను

హిందూమహాసభానాయకుల విస్పష్ట ప్రకటనలు

అమృతసర్, డిశంబరు 26:—

రాజకీయ నిర్బంధితులను విడిచిపెట్టవలసిందనీ, ప్రతిష్టంభనను అంతమొందించడానికి సమాలోచనలు సల్పగల ఒక కమిటీ నియామకం కావలెననీ హిందూమహాసభ రజతోత్సవ ఆహ్వానసంఘాధ్యక్షుడు సర్ గోకుల్ చంద్ నరాంగ్ నేడు ప్రకటించాడు. కాంగ్రెసు మంత్రులు రాజీనామా పెట్టినతర్వాత రాష్ట్రాలలో అధికారస్వీకారం చేసిన వారికి దర్పం పెంపొందెనని ఆయన ఉపన్యసించాడు.

సభాస్థలం తిలక్‌నగర్. ఇందులోనే ఒక శతాబ్ది చతుర్థానికి పూర్వం చరిత్రాత్మకమగు కాంగ్రెసుమహాసభ జరిగింది.

నిమృతశాసనుల ఉన్మత్తమంత్రుల ప్రభుత్వ పైఖరిలో ఏమాత్రమూ మార్పు కనుపించలేదనీ, అందుచేత హిందూమహాసభ ప్రభుత్వ జాడాసీన్యాన్ని తొలగింపజేసేందుకు ఒత్తిడి కలిగించవలెనని సర్ గోకుల్‌చంద్ నరాంగ్ విశదీకరించాడు. అఖండ భారతంలో నివ్వసించే ఇతరమతస్థుల, సంఘీయుల సహకారాన్ని హిందూసభ వాంఛించదగునని ఆయన అన్నాడు.

పంజాబ్‌లో పాకిస్థాన తత్వం

సర్ గోకుల్‌చంద్ పంజాబులో హిందువుల పరిస్థితిని ఇలా వర్ణించాడు: "పంజాబులో పాకిస్థానం ఏర్పడితే ఎంచవచ్చును రాష్ట్రమంత్రి మండలి అంతా ఒకే మతానికి చెందినవారు. ఆమతశాసనమే మంత్రి ఒక డేవున్నాడు. అతడు పంజాబ్ విశ్వవిద్యాలయ ప్రతినిధి. కనక ఇదివరలో ప్రజాప్రతినిధి అమతశాసనమే చెందినవాడు లేడు. అటక్కడిసి ఆతడి సహచరులు, మంత్రులమతశాసనాలబొమ్మ అని వర్ణించడం కర్దు. ఇటీ స్థితి. గ్రామసీమలలో మార్పులైన అత్యధిక సంఖ్యాక ముస్లిములవలన హిందువులు నానా బాధలు పడుతున్నారు. న్యాయస్థానాలకు వెళ్లి చెప్పుకోడానికి కూడా వీలులేకుండా వున్నది. రాష్ట్రములలో ముస్లిముల అస్తి, పాస్తులు జీవనరక్షణ భద్రంగా కాపాడబడుతున్నవి. ముస్లిం రాష్ట్రములలో హిందువుల పరిస్థితులు, వ్యాపారములు అణగద్రొక్కబడుతున్నవి. రాష్ట్రీయ స్వపరిపాలన రాకపోయిందు వున్న హక్కులు సైతం హిందువులకు మృగ్యమైనవి. పంజాబులో యూనియనిస్టుపార్టీ ప్రభుత్వం వున్నదని చెప్పేమాటలో నిజంలేదు. ఆ ప్రభుత్వం కేవలం పాకిస్థాన్ ప్రభుత్వమే."

కాంగ్రెసువాదులు అస్పృశ్యులుకారు

కాంగ్రెసుకు హిందువులకు వుండవలసిన సంబంధాన్ని గురించి సర్ గోకుల్‌చంద్ ఇలా ప్రసంగించాడు: "కాంగ్రెసువాదులు అస్పృశ్యులు కారు. వారి ఆశయం, మనసంకల్పం రెండూ ఒకటే-సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధి. హిందువులు బలహీనులైతే, కాంగ్రెసు బలహీనమవుతుంది. హిందువులేగదా కాంగ్రెసుకు పట్టుగొమ్మ! కొన్ని ప్రత్యేక సమయములందు పట్టుపట్టి హిందువులు పోరాడవలసి వున్నది. గనక హిందూమహాసభతో అవసరం తప్పింది."

భవిష్యద్భారత రాజ్యాంగవిధాన నిర్మాణం ఏరీతిగా వుంటే బాగుంటుంది అనేవిషయమై సర్ గోకుల్‌చంద్ కొన్ని సూచనలను చేశాడు. మైనారిటీలకు సంరక్షణలు వుండవలసిందేకాని మతంవారీగా శాసనసభలో సభ్యత్వాలు విభజించడం కూడదన్నాడు. జాతీయతకు భంగంకాని విధంగా వుండే రాజ్యాంగవిషయకమైన మరికొన్ని సూచనలను ఇటువంటివానినే ఆయన ప్రసంగవశంగా చేశారు.

అమృతసర్, డిసెంబరు 26:—

భారతదేశంలోని వివిధప్రాంతములనుండి వచ్చిన ప్రతినిధులు తదితరులు కలిపి 50,000 మంది జనం గుమిగూడిన మహామండపంలో హిందూమహాసభ రజతోత్సవసభ 'వందేమాతరం' గానంతో ఆరంభమైనది. మండపంలో తావులేక వేలకొలది జనం వెలుపల నిలబడి దూరశ్రవణ యంత్రసహాయంతో సభలోని ప్రకటనలను వినవలసివచ్చింది.

సభానిబేదికపై భారతప్రభుత్వ ఖండాంతర భారతీయశాఖాసభ్యుడు, శ్రీ యన్. బి. ఖరే, డాక్టరు మూంజే, కాశీంబజార్ మహారాజా, సింధుమంత్రి వధ్వానీ, రావుసాహెబు గోకుల్‌దాస్ ఆసీనులై వుండిరి.

సర్ రాధాకృష్ణన్, కె. యం. మున్షీ, ఢిల్లీలోని వైశ్యాకమిషనర్ ట్సాంగ్, సర్ పాటేలాల్, పంజాబుమంత్రి సర్ బల్దేవ్ సింగ్, ఇండియా గవర్నమెంటు లా మెంబర్, సర్ ఎ. కె. రాయ్, దివాన్‌బహదూర్ కృష్ణస్వామయ్యంగార్, జమ్నాదాస్ మెహతాగారలు సభకు సందేశములను పంపిరి.

వేనకువేలుగా హిందూ సభలో చేరవలెను

హిందువులకు డా॥ ముఖర్జీ ఉద్బోధము

అమృతసరము, డిశంబరు 26:—

స్వాతంత్ర్యసిద్ధికిని, భారతదేశ ఐక్యతకును హిందూమహాసభవారు గావించుచున్న పోరాటమునకు బలము చేకూర్చుటకుగాను హిందువులు వేనకువేలుగా మహాసభలో చేరవలెనని నేటి ఉదయము కళాకావంద సోత్సవము జరుపుచు డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారు చెప్పిరి.

ఇంకను ఆయన యిట్లుచెప్పెను:—

తమ జాతీయాశయమును సాధించుటకు భారతీయులు చేయవలసిన త్యాగమునకు ఈ పతాక చిహ్నముగా నున్నది. పతాకపై ముద్రింపబడిన కత్తి, ఏ జాతి కత్తిశేషుండ జీవింపజాలదని మాటిమాటికి మనకు జ్ఞాపకము చేయుచున్నది. కత్తిలేకపోవుటవల్లనే నిన్న మన ఊరేగింపును విచ్ఛిన్నముచేయ వీలయ్యెను. కేవలము యాచనవల్ల స్వాతంత్ర్యము కాదలియు, దానికై మనము పోరాడవలసియున్నదని గూడ అది మనకు జ్ఞాపకము చేయుచున్నది. ప్రపంచముపై అధికారము నెరపుటకు కేవలము కత్తిపైన ఆధారపడరాదు. న్యాయము ధర్మముపై నాధారపడవలెను.

కాంగ్రెస్ నాయకులను విడుదలచేయవలెను

అమృతసరము, డిసెంబరు 26:—

నేటిరాత్రి 9-30 గంటలకు సమావేశమైన అ. భా. హిందూమహాసభ విషయ నిర్ణయ సభవారు, 6 తీర్మానములు నామోదించి రాత్రి 1 గంటకు సభ చాలించిరి.

ముఖ్యతీర్మానము రాజకీయప్రతిష్టంభనమునకు సంబంధించియున్నదని తెలియుచున్నది. కాంగ్రెస్ నాయకులను విడుదలచేయవలెననియు, కేంద్రమునందు జాతీయప్రభుత్వ మేర్పరుపవలెననియు తీర్మానము కోరుచున్నది.

భారతదేశ స్వాతంత్ర్యమును నిశ్చితముగా, అనిర్ద్వంద్వముగా ప్రకటింపవలెనని మరియొక తీర్మానము కోరుచున్నది. పాకిస్థాను, హిందూసంఘటన, సత్యార్థ ప్రకాశికల విషయమై గూడ సభవారు తీర్మానములు నామోదించిరి. ఈ తీర్మానములు ఆలేపు మహాసభ బహిరంగ సమావేశములో చర్చింపబడును.

చిటగాంగ్ పై మరో విమానదాడి

6 శత్రువిమానాలు వడగొట్టబడెను

నష్టం స్వల్పము

న్యూఢిల్లీ, డిశంబరు 27:—

నిన్న ఉదయం జపాను బాంబరు విమానాలు కొన్ని, ఫైటరువిమానాల రక్షణతో చిటగాంగ్ పైకి వచ్చి బాంబులు వేసినవి.

మనవిమానాలు పైకి వెళ్లి శత్రువిమానాలను తలపడి పోరాడి, ఐదు విమానాలను పడగొట్టినవి. మరి మూడు శత్రువిమానాలకు దెబ్బలు తగిలి శిథిలమైనవి.

మన విమానధ్వంసక శతఘ్నులు ఒక శత్రువిమానమును పడగొట్టినవి. మరియొక విమానమును నష్టపరచినవి.

ఇంతవరకు వచ్చినవార్తల ప్రకారం—మనకు కలిగిన ఆస్తినష్టం, ప్రాణనష్టం, స్వల్పము.

శ్రీ అలపర్తి వెంకటరత్నంగారి వెరోలు ముగింపు

తెనాలి, డిశంబరు 24:—

తంజావూరు జైలులో డిటెన్యూగానుండి పెరోలుపై విడుదల గాబడిన యడ్లపల్లి వాస్తవ్యులు శ్రీ అలపర్తి వెంకటరత్నంగారు తమ పెరోలు గడువు పూర్తియగుటచే తిరిగి నిన్న తెరాత్రి రైలులో తంజావూరు జైలునకు వెళ్లిరి.

గుంటూరు, డిశంబరు 26:—

శ్రీ నేతి వెంకటాచలపతి రావుగారు గుంటూరు కాంగ్రెసు నాయకులు "పెరోలు" కాలము పూర్తికాగానే, నిన్న సాయంకాలము తంజావూరుకు బయలుదేరిరి. వీరు తంజావూరు జైలులో యుంచబడుదురు.

శ్రీ అయినంపూడి చక్రధర్‌గారి విడుదల

తెనాలి, డిశంబరు 25:—

లోగడ తెనాలి పోలీసువారిచే అరెస్టు చేయబడి బెజవాడ సబ్ జైలులో నుంచబడిన శ్రీ అయినంపూడి చక్రధర్‌గారిని పోలీసువారు విడుదలగావించిరి.

రాష్ట్రీయ మద్యనిషేధ సభలో

శ్రీ పి. చంచయ్యగారి అధ్యక్షోపన్యాసము

అన్నివక్షములు, వివిధమతస్థులు ప్రభుత్వచర్యను ఖండించిరి

చెన్నపురి, డిసెంబరు 27:—

మద్రాసు మద్యనిషేధ సమావేశము నేడు మధ్యాహ్నం నంటే గంటకు వి. పి. హాలులో సమావేశమైంది. మౌల్వీ అబ్దుల్ కరీమ్ సాహెబ్ (జాంబజార్ జామా మసీదు ప్రధాన పౌరోహితుని) వుర్దూ ప్రార్థనతో సభ ప్రారంభమైంది. చిరంజీవి కమలా సోదరీమణులు తెలుగులో ప్రార్థనచేశారు.

శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీ ముత్తురంగముదల్యార్, శ్రీ డి. బ. భావ్యంఆయ్యంగారు, శ్రీ బి. ఎస్. మూర్తి, డి. బ. రంగనాథ మొదల్యార్, వి. చక్రయచెట్టి, శ్రీ కె. వరదాచారి, మేయరు నియంతుల్లా, పాపి వెంకటాచలం చెట్టి, శ్రీ టి. టి. కృష్ణమాచారి, కట్టా వెంకటరాఘవాచారి, శ్రీ నందూరి ప్రసాదరావు, ఎస్. కె. బియాతాని, డా॥ అనంగరాచారి, డి. రామలింగారెడ్డి, (ఎం. ఎల్. ఎ.), దర్శి చెంచయ్య, దర్శి సుభద్రమ్మ, కొట్రగడ్డ వెంకటనారాయణ, వి. ఎం. రామస్వామి మొదల్యారు మున్నగు శాసనసభ్యులు, పురప్రెద్దులు, మండలములందలి స్థానిక సంస్థల ప్రతినిధులు, షెడ్యూలు కులస్త్రీలు, ముస్లిముసభతో ప్రత్యేకముగ చెప్పదగును. విక్టోరియా హాలంతయు నిండిపోయెను.

సందేశాలు

సర్ సి.ఆర్. రెడ్డి, సర్ గోపాలస్వామి, ఆర్. శ్రీనివాసన్ (ఎం. ఎల్. సి), వి. నాడిముత్తుపిళ్లై, ఓరుగంటి వెంకటసుబ్బయ్య, ఎస్. కె. కటగోపమొదల్యారు (ఎం. ఎల్. సి.), స్వామి సహజానంద, ఎం. ఎల్. ఎ. వి. టి. మునుస్వామిపిళ్లై, వి. జె. థాంప్సన్ (చీఫ్ సెక్రటరీ సాల్వేషన్ ఆర్మీ), రాజకుమార్ వి. రాజారాం పాండే రామ్నాడ్, ఎ. జె. ప్లాట్‌గారలు సభ జయప్రదంగా జరుపగోరుచూ సందేశాల నంపిరి.

శ్రీ పి. చంచయ్యగారి అధ్యక్షోపన్యాసము

మన నాయకులు చెరసాలలలో నున్నంతకాలము బహిరంగసభలలో పాల్గొన గూడదని నిశ్చయించుకొనియుంటిని. కాని, ఈ నియమమును ఇప్పుడు భంగపరుచుటకు రెండు ముఖ్య కారణములు కలవు. మొదటిది మద్యపానమును నిషేధింపవలెనని ప్రజలందరు కోరుచున్నారనియు, దానిని రద్దుచేయుట యేమతమువారికిని యిష్టము లేదనియు నేను స్పష్టము చేయగోరుచున్నాను. ఇందు విషయమై క్రైస్తవులు, హిందువులతో హృదయపూర్వకముగా చేతులు కలుపగోరుచున్నారు. ప్రభుత్వమువారు చేయబూనిన పని రాజనీతిపరిజ్ఞానమును ప్రదర్శింపకపోతుటట్లుండ నైతికముగా గూడ యెంతమాత్రము సమర్థనీయము కాదు. ఈ సమస్య కేవలము సాంఘికసమస్యమాత్రమే గాదు, నైతికసమస్యగూడను. సంఘము జారవిరించిన చెడుగులను తొలగించుటకు ప్రపంచమంతటిలోను జరుగుచున్న పోరాటములో నిది అంతర్భాగమై యున్నది. మద్యనిషేధమునకు జయము కలుగుచో యీ ఉద్యమము బలపడును. లేనిచో బలహీనమగును.

అమెరికాలో మద్యపాన నిషేధశాసనము విఫలమగుటవల్ల పశ్చిమదేశములలో అభివృద్ధికి స్థిరముగా నిరోధము కలిగెను. కాని భారతదేశము నందలి పరిస్థితులు మద్యనిషేధమునకు అనుకూలముగా నుండుటవల్ల మద్యపాననిషేధము గావించు ప్రయత్నము జయప్రదమగునని ఆశింపబడెను. ఇప్పుడు ప్రభుత్వమువారు గైకొన దలచుచున్న చర్యలు మానవుల క్షేమమునకును ముఖ్యముగా బీదల క్షేమమునకును భంగకరము.

ప్రభుత్వచర్య అవసరము కాదు

మద్యపాననిషేధమును రద్దుచేయవలెనని ప్రజలు కోరుటలేదు. స్వలాభాపేక్షుపరులు గూడ యిట్లు కోరుటలేదు. అమెరికాలో మద్యనిషేధము అపజయము గాంచినందువల్ల మనదేశములో దానిని రద్దుచేయ వలసిన అవసరము లేదు. మద్యపానమును నిషేధింపవలెననియే భారత ప్రజలు కోరుచున్నారు. అందుకే వారు ప్రత్యేక పన్నులభారమును వహింప సంగీకరించిరి. ప్రజల తోడ్పాటులేకుండ పరిపాలించుచున్న ప్రజల యిష్టమునకు విరుద్ధముగా ప్రభుత్వమువారు దీనిని రద్దుచేయ గోరుచున్నారు. రాజ్యాంగవిధానము రద్దయియున్నసమయమున ప్రజాప్రతినిధిప్రభుత్వమువారు గావించిన శాసనమును ప్రజలయిష్టమునకు విరుద్ధముగా కార్యవర్గమువారు రద్దు చేయ దలచుచున్నారు. రాజకీయముగా విచారించినను, నైతికముగా విచారించినను ప్రభుత్వమువారి రిట్లు చేయుట కెట్టికారణము కనపడదు. నిరంకుశప్రభుత్వము తప్పనిసరియైనప్పుడు లొంగును. పిలైనప్పుడు ప్రజలోర్కెలను తృణీకరించును.

ఈ సూచనను ప్రతిఘటించు ఆందోళన యిదివరకు ప్రభుత్వములో ప్రధానిగానుండిన మహాశయుని నాయకత్వమునజరుగుచున్నది. మాజీప్రధాని చాల బాధ్యతతోను, పశ్చాత్తాపముగాను ప్రవర్తించెనని ప్రభుత్వమువారే అంగీకరించియుండిరి. ఈ విషయమున శాసనసభ్యులందరితో డ్పాటు ఆయనకు కలదు. ఈ సభ్యులు శాసనసభకు హాజరగు నవకాశము లేకపోయినను యింకను ప్రజాభిప్రాయమును వెల్లడించుచున్నారు.

6-వ పేజీ చూడుడు.

ముద్రవేయని బట్టలనూలు ప్రభుత్వం జప్తుచేసే పద్ధతి

పత్రికాప్రతినిధుల సభలో టెక్స్‌టయిల్ కమిషనరు వివరణము

మదరాసు, డిశంబరు 27:—

చన్నరాష్ట్రం టెక్స్‌టయిలు కమిషనరు యస్. వెంకటేశ్వరనుగారు నేడు పత్రికాప్రతినిధుల సభలో ప్రభుత్వంవారి ముద్రవేయని వస్త్రములకు ముద్రవేసే విధానంగూర్చి బోధపరచి తెలిపిరి. ప్రభుత్వ ముద్రపడని నూలు వస్త్రములు నూలు జనవరి 1-వ తేదీ తరువాత విక్రయింపరాదని కేంద్రప్రభుత్వంవారు యీనెల 23-వ తేదీన ఉత్తరువు ప్రకటించియుండిరి. ఈ ఉత్తరువు మిల్లులలోను, పవరుమగ్గాలలోను 1-3-43 తేదీకి పూర్వం తయారయిన వస్త్రములకు నూలునకు ముద్రలేనపుడే వర్తించును. చేనేతవస్త్రములు, చేతినూలు, విదేశాలనుండి దిగుమతియగు ప్రత్తివస్త్రాలు నూలునకు, వేసంగివస్త్రాలుగా ఎంచబడిన యీ దిగువతరగతుల వస్త్రాలకు పదరు ఉత్తరువు వర్తింపదు. వేసంగి వస్త్రాలనగా పన్నని మల్లులు. సమ్మరుటెక్సు, డోరియాలు, దోమతెరలు, అంబరిల్లా క్లాతు. ఇవి 30-6-44 తేదీలోగా విక్రయింపవచ్చును.

31-12-43 తేదీ వ్యాపారం ముగిసినానాక వర్తకులు ముద్రపడని సరకంతా వేరుగ నుంచి, జాబితా తయారుచేసి ప్రభుత్వోద్యోగి రాగానే ఒప్పగించాలి. ప్రభుత్వంవారు ముద్రవేసేపని త్వరగా ముగించుటకై సుమారు 100 మంది ఇనస్పెక్టరులను నియమించిరి. వారు రాగానే సరకు చూపిస్తే ముద్రవేస్తారు. అట్లాచేయనిచో వర్తకులు శిక్షార్హులగుదురు. ముద్రవేసేవరకు సరకు వర్తకులమ్ముట నేరమగును. ముద్రపడని వస్త్రాలు నూలు నీలవేసి దుకాణదారునివద్దనే భద్రంగా నుంచెదరు. అది తిరిగి ఉద్యోగులు తెలిసేవరకు అమ్మరాదు. ముద్రవేయుటకు మిల్లు వెలుపల గరిష్టధరలో 10% వంతు నుండుగా చెల్లించంది ఉద్యోగులు ముద్రవేయరు. రుసుము ప్రైజరీలో లేకరిజర్వ్ బ్యాంకులో చెల్లించి రసీదు చూపాలి.

ముద్రవేసిన సరకు ఆ నెలనుండి ఆరు నెలలలోగా అమ్మివేయాలి. గరిష్టధరకు మించి అమ్మరాదు. ముద్రవేయుటకు చెల్లించే రుసుము ధరలోచేర్చి కొనేవారివద్ద వసూలు చేయరాదు.

వర్తకులు ప్రత్యేకసంఘము లేర్పరచుకొన్నచో వారి ప్రతినిధులర్గురు మించకుండా స్టాంపింగు ఇనస్పెక్టరులకు సహాయంచేయుటకుసలహాసంఘములుగ చేర్చుకొనబడుదురు.

ప్రశ్నలకు బదులు చెప్పుచు కమిషనరు, డిశంబరు 10 నాటికి వర్తకులవద్ద మిగిలియున్న వస్త్రములు నూలు సంఖ్యలు 17 జిల్లాలనుండి తెలియవచ్చినవనియు, మిగిలిన జిల్లాలనుండి రానున్నవనియు తెలిపిరి. వస్త్రములు 2,20,33,802 గజాలు, నూలు 2,104 బేల్సు గలదు. ఇవి 1943 జులయి 31 నాటి సరకులో వస్త్రములను 18% వంతు నూలు 8% వంతుకన్న తక్కువగలదనిరి.

నాయకుల విడుదలకు లీగు పూనుకొనవలెను

బొంబాయి కార్మిక నాయకుని ప్రకటన

కరాచీ, డిసెంబరు 27:—

కాంగ్రెసునాయకులను విడిపించుటకు ముస్లిమ్ లీగు పూనుకొనవలెనని నేడు బ్రధమరాష్ట్రీయ మజ్‌దూర్ సభలో వర్తమానతవహించుచు బొంబాయి కార్మికనాయకుడగు యస్. ఎ. డాంగుగారు కోరిరి. అన్నిజాతులవారికిని స్వయంనిర్ణయాధికారము కొనుగు ప్రాతిపదికపై కాంగ్రెస్-లీగు రాజీ అత్యవసరమనియు, కేంద్రమున జాతీయప్రభుత్వమేలేదని స్వయంనిర్ణయాధికారము లభింపజేయనియు ఆయన చెప్పెను.

దేశమునందని ప్రధాన రాజకీయపక్షములకు రాజీకుదుర్చుటకు కార్మికులు ప్రయత్నింపవలెనని డాంగుగారు దుర్బోధించిరి.

తీర్మానము

కాంగ్రెస్ నాయకులను విడుదల చేయవలెననియు, స్వయంనిర్ణయాధికారప్రాతిపదికపై కాంగ్రెస్ లీగు రాజీ అవసరమనియు, కేంద్రమున జాతీయప్రభుత్వ మవసరమనియు సభవారు తీర్మానించిరి.

రాజకీయఖైదీ విడుదల

నిడుబ్రోలు, డిసంబరు 26:—

బాపట్లవాస్తవ్యులగు డాక్టర్ స్థానం పార్థసారథిగారు బళ్లారి సెంట్రలుజైలు నుంచి విడుదలయి నేడు యిచ్చటకువచ్చిరి.

రెండోరంగం త్వరలో ఆరంభం

కెనడాసేన దండయాత్రకు ముందంజవేయును

లండను, డిసెంబరు 26:—

కెనడానుంచి ఇంగ్లండుకు పంపబడిన కెనడాసేనలకు మున్నాటనుగారు సేనాధిపతిగా వ్యవహరించుచుండిరి. వీరికి ఆరోగ్యస్థితి సరిగా లేనందున వీరిస్థానే కెన్నెటుమ్యాక్టుగారు నియమింపబడిరి. వీరి కార్యస్థానము లండనులోనే యుండును. కాని మాక్నాటనుగారి స్థానే క్రొత్తగా స్థిరంగా ఇంకొకరు నియమింపబడేవరకు వీరే మాక్నాటనుగారిస్థానే వ్యవహరిస్తూ ఉంటారు.

రెండోరంగం ఉపక్రమింపబడునప్పుడు కెనడాసేనలు ముందంజవేయగలవు. అందుకొరకై కెనడాసేనలను మాక్నాటనుగారు తర్ఫీదుకు చేసి సిద్ధంగా ఉంచిరి.

ద్వితీయరంగం ప్రారంభింపబడినప్పుడు ఈ దండయాత్రలో ముందంజవేయు సేనలు కెనడాసేనలే యని నేడు అధికారికత్యాచెల్లడిచేసిరి.

హిం॥ మహాసభాధ్యక్షుని ఊరేగింపు నిషేధము

ఆహ్వానసంఘాధ్యక్షుని ప్రకటన

అమృతసరము, డిశంబరు 26:—

నిన్న హిందూమహాసభాధ్యక్షుని ఊరేగింపు నిషేధము విషయమై ఆహ్వానసంఘాధ్యక్షుడగు సర్ గోకులచందు జారాంగుగారీ క్రింద్రప్రకటన గావించుచున్నారు:—

మహావీరదళ వాలంటీర్లు ధరించుచున్న బొక్కాలకు జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు ఆక్షేపించిరి. ఈ బొక్కాలు సైనికుల బొక్కాలను పోలియున్నవని వారు చెప్పిరి. తదనుసారముగా, ఊరేగింపులో నున్న శాంతిసైనికులెవ్వరు ఆయుధములుగాని, సైనికులు ధరించునట్టి ఉడుపులుగాని ధరింపకూడని అధికారులు ఉత్తరువు గావించిరనియు, ఇట్టిబొక్కాలు ధరించువారు వానిపై కోట్లు ధరింపవలెననియు దూరశ్రవణయంత్రము ద్వారా ప్రకటింపబడెను. తరువాత ఊరేగింపు బయలుదేరెను.

ఊరేగింపు దాదాపు ఒకగంట సాగిన తరువాత సిటీ మేజిస్ట్రేటు మహాసభాధ్యక్షుని వద్దకును, ఆహ్వానసంఘాధ్యక్షుని వద్దకును వచ్చి లైసెన్సు రద్దుచేయబడెనని చెప్పెను. కారణమడుగగా బొక్కాలకు సంబంధించిన ఉత్తరువును సభవారు పాటింపలేదని ఆయన చెప్పెను. జిల్లామేజిస్ట్రేటు ఉత్తరువుకు అసమ్మతి తెలుపుటకుగాను మహావీరదళవాలంటీర్లెవ్వరును. ఉత్సవము వెంట రాలేదనియు, ఈ విషయము మహావీరదళనాయకుడు అధ్యక్షుని కెరింగించెననియు సిటీ మేజిస్ట్రేటుకు తెలుపబడెను. సిటీ మేజిస్ట్రేటు ఈమాట విని ఆశ్చర్యము నటించుచు మహావీరదళ శాంతిసైనికు డెవ్వడును ఊరేగింపుతో రాలేదని అధ్యక్షుడు పంపిన సందేశమును తాను జిల్లా మేజిస్ట్రేటు కెరింగించెదనని చెప్పెను. జిల్లా మేజిస్ట్రేటునుండిగాని, సిటీ మేజిస్ట్రేటునుండిగాని ప్రత్యుత్తరము వచ్చునేమో యని అధ్యక్షుడు వేచియుండెను.

ఆశ్వికులును, పదాతులునగు పోలీసులును, స్వయముగా పోలీసు సూపరింటెండెంటు వచ్చి ఊరేగింపును హఠాత్తుగా ఆపి, వెళ్లిపోవలసిన దని ఊరేగింపులోనివారిని ఉత్తరువు చేసిరనునదే అధ్యక్షుడు పంపిన సందేశమునకు వచ్చిన ప్రత్యుత్తరము.

బొక్కదుస్తులను ధరింపరాదని అధికారుల ఉత్తరువు

సైనికుల దుస్తులను పోలిన ఖాకీ 'యూనిఫారము' ల నెవ్వరు ధరింపరాదని స్థానికాధికారులు నగరములో దప్పుచేయించిరి

వెద్దజర్మను యుద్ధనావ ముంచివేయబడెను

26 వేలటన్నుల స్కార్‌రన్ హోస్టు నాశనము

బర్లిను, డిసెంబరు 27:—

స్కార్‌రన్‌హోస్టు అను పెద్ద యుద్ధనావ మునిగిపోయినదని జర్మను వార్తాసంఘము ప్రకటించెను.

నార్తుకేప్ అను అగ్రమునకు దూరముగా ఈ పెద్ద జర్మనుయుద్ధనావ ముంచబడెను. అడ్మిరలు సర్ బ్రూస్ ఫ్రేజరు అను బ్రిటిష్ నౌకాదళాధిపతి నాయకత్వమున కొన్ని బ్రిటిషు యుద్ధనావలు రష్యాకు ఉత్తర సముద్రమార్గమున పోవుచుండిన యుద్ధసామగ్రి సప్లయు రవాణానావలను కాపాడెంటకాపలాగా పోవుచుండెను. కాపలాగా పోతున్న ఆ బ్రిటిషు యుద్ధనావలకు స్కార్‌రన్‌హోస్టు అను జర్మను యుద్ధనావ కన్పించెను. డిసెంబరు 26 తేదీని ఆ జర్మను యుద్ధనావతో బ్రిటిషు యుద్ధనావలు నాకాయుద్ధంచేసి నార్తుకేప్ అగ్రమునకు సమీపంలో ఆ జర్మను యుద్ధనావను ముంచివేసెను.

స్కార్‌రన్‌హోస్టు అను యీ జర్మను యుద్ధనావ 26 వేలటన్నుల పెద్ద యుద్ధనావ. ఇది 1936 సం॥లో నిర్మింపబడెను. 1461 మంది నౌకాశ్రితులు యీ నావమీద మామూలుగా ఉంటారు. ఈ నావయున్నూ నీసెనూ అను జర్మను యుద్ధనావయున్నూ బ్రెస్టు రేవులో చాలకాలం ఉంటూ ఉండగా బ్రిటిషువిమానాలు వెళ్లి బాంబులువేసి వచ్చుచుండెను.

గాంధిజీ సందేశము పంపవచ్చుననువార్త

కేవలము అసత్యమని దేవదాసుగాంధి ప్రకటన

పూనా, డిసెంబరు 26:—

శ్రీ దేవదాసుగాంధిగారు ఈ క్రింద్రప్రకటన గావించుచున్నారు:—

రాజకీయపరిస్థితుల విషయమై నేను గాంధిజీతో చర్చలు జరుపుచున్నాననియు, నా ద్వారా ప్రజలకు సందేశము పంపగాంధిగారికి ప్రభుత్వమువారనుమతి యొసంగిరనియు కొన్ని ప్రసిద్ధపత్రికలలో ప్రచురింపబడిన వార్తను నేను చూచితిని. ఈ వార్త కేవలము బాధ్యతావిరహితము, అనర్థదాయకము, నిరాధారమునైయున్నది. మా తల్లి చాల జబ్బుగానుండుటచేత తరుచుగా, తన పరిశీలనగంటనే పామెను చూచుటకు అధికారులు నా కనుమతి యొసంగిరి. ఈ సందర్శన సమయమున అధికారులు వేయికండ్లతో కనిపెట్టి చూచుచుందురు. ఈ సందర్శనము జరుగునప్పుడు మా నాయనగారుగూడ నున్నను డిటెన్షను క్యాంపులో ఆయనతో గాని మరెవ్వరితోగాని రాజకీయములను గూర్చి చర్చింపరాదని ప్రభుత్వమువారు స్పష్టముగా తెలిపియుండిరి. ఈనియమమును నేను నిష్కర్షగా పాటించుచున్నాను. కనుక గాంధిగారినుండి ప్రజలకుగాని మరెవ్వరికిగాని, ఏవిషయమునుగూర్చి యైనను నేనుసందేశము పొందగోరు ప్రసక్తియే లేదు.

6-వ పేజీ చూడుడు.

ప్రకటన

ఇంతవరకు మద్రాసు, నెం. 20 రుగిడ్డంగిపేటలో, శ్రీమతుల వ్యాపారము చేయుచున్న యం. రాజమున్నారు శెట్టి అండ్ కో., అను పేరుతో వ్యవహరింపబడుచున్న భాగస్వాముల వ్యాపారము యీ కంపెనీ, అందరి భాగస్తుల అంగీకారముతో 1943 సం॥ డిసెంబరు నెల 15 తేది నుండి నిలిపివేయబడినది.

యం. రాజమున్నారుశెట్టి,
పి. అమ్మణి అమ్మ,
టి. వరదరాజులుశెట్టి,
నిలిపివేయబడిన యం. రాజమున్నారు శెట్టి అండు కో., భాగస్తులు.

నోటీసు

మా జాయింటు కుటుంబములో ఒకరగు బండ్ల సుబ్బారాయుడుగారి కుమారుడు బండ్ల శివప్రసాదరావు, వయసు 16 సంవత్సరములు, మైనరు, అయినందున సదరు శివప్రసాదరావుకు నగలమీద అప్పులు ఇవ్వకూడదనియు, వాటిని కొనకూడదనియు మా జాయింటు కుటుంబమునకు చెందిన ప్రామిసరీ నోట్లమీదగాని స్థిరాస్తి తాకట్లమీదగాని అతనికి అప్పులివ్వకూడదనియు, ఈ నోటీసుకు భిన్నముగా అతనికి ఎవరుగాని అప్పులిచ్చినను, అతనితో వ్యవహరించినను వారు వారి స్వంతబాధ్యతపైననే వ్యవహరించినట్లు పరిగణించబడునని యు, అట్టి లావాదేవీలు జాయింటు కుటుంబమునకు వర్తించవనియు, అట్టి లావాదేవీలు చేసినవారు ఆ ప్రకారము తనచర్యకు బాధ్యులుకాగలరనియు ఇందుమూలముగా ఇందుకు సంబంధించినవారిని, ప్రజలను హెచ్చరించడమైనది.

(సం.) 1. బండ్ల సుబ్బారాయుడు,
(బండ్ల శివప్రసాదరావు తండ్రి, గార్డియను.)
(సం.) 2. బి. వి. భద్రయ్య,
మానేజరు, బండ్ల వీరాస్వామి అండ్ కోటయ్య,
జాయింటు హిందూ అవిభక్తకుటుంబము,
రావూరిపేట, పేటపాలెంపోస్టు
గుంటూరుజిల్లా. తేది 24-12-1943.

సుప్రసిద్ధ
ఆయుర్వేదౌషధములు

ఆరోగ్యసుఖ:—సెగ సవాయి వ్యాధులకు
ఆనందసుఖ:—బలహీనత, సమస్త వ్యాధులకు
పరమేశ్వరసుఖ:—సమస్త శుక్రనష్టములకు
రత్నసుఖ:—చర్మవ్యాధులు, రక్తవ్యాధులు
ప్రదరాస్త్రీరోగము:—స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు
N.B. ఇవి గాక ఇంకను మా వద్ద 250 రకముల మందులు మా వైద్యగ్రంథములు కలవు
వలయువారు:—
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి.

ఉచితం
నిజమయిన చేతిగడియారం
ఒక అద్భుత పరిశోధన
మాజిక్ ఉంగరం
ఇంద్రజాలశక్తి సహాయంతో యీ ఉంగరం తయారుచేయబడినది. దీని ప్రభావం అద్వితీయం. దానిని ధరించినవారికి అసాధ్యమైన కార్యాలుకూడా సాధ్యం అగును. దుష్టగ్రహాలఆటలు సాగవు. ఎవరినైనా వారి చెప్పుచేతలలో నుంచుకోగలరు. ప్రేమ కోర్టువ్యవహారాలలోను, ఉద్యోగములలోను జయశీలురాంది, అంతులేని ధనం ఆర్జించగలరు. ఇది కేవలం అంగరక్షకుని వంటిది. దీనివాడి, ప్రథమరాత్రిలోనే దానిప్రభావాన్ని గమనించండి.
వెలలు రు. 1/15. ప్యాకింగు పోస్టేజీలకు అ. 13 అధికం. మూడు రు. 5/- 12, రు. 18/-లు మాత్రము.
ప్రమోలవం లేకున్న నెల జాపను యివ్వబడును.
10 సంలు గ్యారంటీ గల నిజమైన చేతిగడియారం ఒకటి ప్రతిఒక్కరికు ఉచితంగా యివ్వబడును. 8(2-111)
EASTERN ARTS ACADEMY (Regd.)
P. Box 233, Lahore.

● కళ్లను శుభ్రపరచును.
● దృష్టిని గుణపరచును.
● కన్నుల యెరుపును తగ్గించును.
● తలనొప్పి మాన్పును.
సీసా రు. 2-7-0. పో. బా. 543, బొంబాయి.
సౌత్ యిండియాకు యేజంట్లు:
బ్రైట్ సన్ అండ్ కో., 117, అన్నివీధి, మద్రాసు.

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య శు॥ ప్రథమ 1943 సం॥ డిసెంబరు 28 మంగళవారం
మం॥ ప్ర ఉ 9-23 విదియ తె 7-27 పూపా ము 1-25 వర్జ్యం రా 9-1 ల 10-31 కు.
తు॥ తృతీయ డిసెంబరు 29 బుధవారం
బు॥ తృతీయ తె 5 9 ఉపా ఉ 12 1 వర్జ్యం ము 3-45 ల 5-15 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష అమావాస్య
సోమవారము

జిన్నాగారికుప్పిగంతులు

కాంగ్రెసు నేడు అధికార నిర్బంధములచే అజ్ఞాతవాసమునందుండుటచే, నిక దేశమున కొంత ప్రాముఖ్యమగు సంస్థలు రెండేమిగిలియున్నవి. వానిలో నొకటి హిందూ మహాసభ, రెండవది ముస్లింలీగు. అందుచే, ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనమునుండి తప్పించి దేశమును స్వాతంత్ర్యపథమున నడుపుట కీ రెండు సంస్థలపైనను గల బాధ్యత నేడు మరింత యధికమైనది. అయినను, కరాచీయందు జరిగిన ముస్లింలీగు వార్షికసమావేశము నందు జిన్నాగారి ప్రసంగమును, తదనంతరకే ప్రకటించెను. "సంగ్రామము ముగియువరకు భారత రాజకీయ సమస్యను దలపెట్టమ"ని ఎమెరి మంత్రి స్పష్టపరచెను. "సంగ్రామము ముగిసినను రాజ్యాంగ ప్రతిష్టంభన తనంతట ముగియునని తలంపరా" దని రాజప్రతినిధి మున్నగు వెల్లడించెను. ఇట్టిస్థితిలో వివేకముగల వారనుసరించదగు మార్గ మేది. హిందువులును మహమ్మదీయులును తమ వివాదముల తాత్కాలికముగనైన ఆవలనుంచి, ఉభయులు కలసి జాతీయ స్వాతంత్ర్యముకొరకు కృషి సల్పుటా లేక హిందూమహమ్మదీయ వైరుధ్యముల నధిక మొనర్చి ఉభయుల స్వాతంత్ర్యమును అసంభవముగ నొనర్చుకొనుటా!

కొత్త బెంగాలుగవర్నరు నియామకం

శాసనసభలో అసమ్మతి తీర్మానం

కలకత్తా, డిసెంబరు 27:—
ఆస్ట్రేలియా పౌరుడను కేసీ గారిని బెంగాలుగవర్నరుగ నియమించినందులకు అసమ్మతి దెలుపుటకు, రానున్న బెంగాలు శాసనసభ సమావేశంలో తీర్మానము నుపన్యసించెద నని, బెంగాలు శాసనసభ కాంగ్రెసు పార్టీనాయకుడగు కిరణ్ శంకర రాయిగారు ప్రకటించిరి.

"మద్యనిషేధం కోరిన వారితో నాకుమాటలేదు"

మహిళాసభ పట్ల గవర్నర్ వింత వైఖరి

మదరాసు, డిసెంబరు 26:—
మద్యనిషేధచట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసినందుకు తమ నిరసనవైఖరిని ప్రకటించిన భారత మహిళల సభ పక్షమున రాయబారాన్ని స్వీకరించనని మద్రాసు గవర్నర్ గారు తెలియజేశారని మహిళాసభ కార్యదర్శిని ప్రకటిస్తున్నది.

డిసెంబరు 15 5 తేదీన మద్య నిషేధ శాసనమును రద్దుచేసిన అధ్వాయిజర్ల ప్రభుత్వ చర్యను మహిళాసభలో నిరసించారు. ఆ తర్వాత, అందువిషయమై గవర్నరుతో సంప్రదించడానికి ఒక రాయబారవర్గాన్ని పంపించవలెనని తీర్మానించుకున్నారు.

ఈ విషయము జిన్నాగారికి తెలియనిది గాదు. అందుచేతనే అతడింతవరకు ప్రభుత్వముతో నేవిధమగు సంఘర్షణను బెట్టుకొనక, జాగ్రత్తగ తప్పించుకొని తిరుగుచున్నాడు. జిన్నాగారును ముస్లింలీగును, ఆహారధాన్యముల ధరల కంట్రోలు విషయమున గావించిన తీర్మానమే ఇందుకు నిదర్శనము. పంజాబు, సింధురాష్ట్రములలోని ముస్లింలీగు ప్రభుత్వములు, ధరల కంట్రోలు పద్ధతిని మొదట ప్రతిఘటించినవి. అట్లు ప్రతిఘటించుటలో ప్రజాప్రతినిధులు గల శాసనసభల వాంఛితముల తాము సఫలపరచుచుంటి మని సింధుమంత్రి ప్రకటించెను. కాని రాజప్రతినిధి కంట్రోలు విధానము సమలు జరుపుటకు కృతనిశ్చయుడై యుండెనని దెలియగనే ముస్లింలీగునాయకు లొక్కమారుగ తమవైఖరి మార్చుకొని ధరల కంట్రోలునకే గాక రేషనింగునుగూడ బలపరచుచు లీగు సమావేశమున తీర్మానించిరి. "బలాత్కారముగనైనను పాకిస్థాన్‌ను ప్రతిష్ఠించుకొనగల" వారి పద్ధతు లీవిధముగ నుండవు.

జిన్నాగారీవిధముగ వ్యవహరించుచున్నంతవరకు 40 కోట్ల హిందువులను మహమ్మదీయులను గూడ శాశ్వతపారతంత్ర్యమునకు గురిచేయుటతప్ప, పాకిస్థాన్ సాధించుకొనలేరు. "బ్రిటిషు సామ్రాజ్యమునకు ఉత్తరక్రియ లొనర్చుటకు గాదు నేను మహామంత్రినైన" దని చర్చిలు ప్రధాని ఇదివరకే ప్రకటించెను. "సంగ్రామము ముగియువరకు భారత రాజకీయ సమస్యను దలపెట్టమ"ని ఎమెరి మంత్రి స్పష్టపరచెను. "సంగ్రామము ముగిసినను రాజ్యాంగ ప్రతిష్టంభన తనంతట ముగియునని తలంపరా" దని రాజప్రతినిధి మున్నగు వెల్లడించెను. ఇట్టిస్థితిలో వివేకముగల వారనుసరించదగు మార్గ మేది. హిందువులును మహమ్మదీయులును తమ వివాదముల తాత్కాలికముగనైన ఆవలనుంచి, ఉభయులు కలసి జాతీయ స్వాతంత్ర్యముకొరకు కృషి సల్పుటా లేక హిందూమహమ్మదీయ వైరుధ్యముల నధిక మొనర్చి ఉభయుల స్వాతంత్ర్యమును అసంభవముగ నొనర్చుకొనుటా!

కేంద్ర, రాష్ట్రశాసనసభలకు ఎన్నికలు జరగాలి

ముస్లింలీగు మహాసభా తీర్మానాలు

కరాచీ, డిశంబరు 26:—
ధరల కంట్రోల్ చక్కగా సాగవలెననీ, శాసనసభలకు ఎన్నికలు జరిపించడం న్యాయమనీ ముస్లింలీగ్ మహాసభలో నేడు తీర్మానించారు. ముస్లిం మహిళల జాతీయసేవా దళమును స్థాపించవలెనని మహిళాసభలో నిర్ణయించుకున్నారు. ముస్లిముల అభ్యున్నతికి దారితీయని ఏ సంస్థలోనూ ముస్లిం మహిళలు సభ్యురాండ్రుగా చేరరాదని కూడా ముస్లిం స్త్రీలసభలో తీర్మానించారు.

లీగ్ నేడు ముస్లిముల పక్షమున అధికారంతో వాదించగల సంస్థగా ఏర్పడివున్నదనీ, బెంగాల్‌లో లీగ్ మంత్రివర్గం శాయశక్తులా కృషిచేసినప్పటికీ, ఇండియా, బ్రిటిషు ప్రభుత్వములు ఆనాంతరాన్ని తప్పించడానికి శ్రద్ధవహించకపోవడం శోచనీయమనీ ముస్లింలీగ్ కార్యదర్శి నవాబ్‌జాదా లియాకత్ అలీఖాన్ లీగ్ మహాసభా ప్రారంభంలో ప్రసంగించాడు.

సింధు మంత్రివర్గ చర్యలకు సమర్థన

ఇండియాప్రభుత్వం ఆహారధాన్యాల పంపకం సక్రమంగా చేయించవలెననీ, దొంగలాభాల సంపాదనకు అవకాశం ఎంతమాత్రం యివ్వరాదనీ, జీవితావసరముల ధరలను కంట్రోల్ చేసి, రేషన్ చేయవలెననీ ధరలకంట్రోల్ తీర్మానంపై హుసేన్ ఇమామ్ ప్రసంగించాడు.

కాంగ్రెసువాదులు లేకుంటే ఎన్నికల కడ్డేమిటి?

రాష్ట్ర, కేంద్రశాసనసభలకు ఎన్నికలు జరిపించవలెనని తీర్మానంపై ప్రసంగిస్తూ, యూహ్యూబ్ త్యార్ ఇలా ప్రశ్నించాడు. "గవర్నమెంటుకు కాంగ్రెసుతో తగవు వుంటే, ఇతరపార్టీ లేమిచేసినవి? ఎన్నికలు ఎందుకు జరపరాదు? ఎన్నికలే గనక ఈ పర్యాయం జరిగితే, ముస్లింప్రజ పాకిస్థాన్ సమస్యపై దెబ్బతీసి వోట్‌చేసిదిఖాయం." అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ. కాజీ మహమ్మదు ఇసా ఇలా అన్నాడు: "కెనడా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా వగైరా అధినివేశాలలో ఎన్నికలు జరగడానికి యుద్ధపరిస్థితులు అడ్డురావడం లేదు."

ఈ సంవత్సరం లీగుకార్యదర్శిగా తిరిగి నవాబ్‌జాదా లియాకత్ అలీఖానును, కోశాధికారిగా సరిహద్దురాష్ట్ర ప్రధాని సర్దార్ ఔరంగజేబ్‌ఖానును ఎన్నుకున్నారు. నవాబ్‌జాదా తన కడిభుజమని జిన్నాసాహెబు బహిరంగసభలో ప్రశంసించినాడు అతను నవాబయ్యేను, కార్మికుని మనస్తత్వముగలవాడట. నవాబుల కందరికీ అతడి ప్రవర్తన మార్గదర్శకమని జిన్నా సభికులకు ఉద్బోధించాడు.

మహమ్మదీయు లందరికీ పవిత్రము, ప్రమాణము కురాన్ గ్రంథమే ననీ, క్రమేణా మహమ్మదీయు లందరూ కలిసి ఒకజాతి, ఒకేగ్రంథం, ఒకేదైవం కలిగివుందురనీ తన విశ్వసించినట్లు జిన్నా ప్రకటించాడు.

మహిళల పురోభివృద్ధి

ముస్లిం మహిళల విద్యావిషయక, ఆర్థిక, రాజ, నైతిక పురోభివృద్ధికై లీగుసభలో పాటు లేడీ హరూన్ అధ్యక్షతను జరిగిన సభలో ప్రణాళికలు చర్చింపబడినవి. పాకిస్థాన్ ప్రాప్తికోసం ముస్లింనారీమణులు శ్రద్ధాళువులై కృషి సల్పవలెనని లేడీ హరూన్ ఉద్బోధించింది.

సంస్థానాల ముస్లిముల కోర్కెలు

కాశ్మీర్‌లో నవాబ్ బహాదర్ యార్‌జంగును ఆదరించినవిధం అన్యాయమని సంస్థానాల ముస్లిములసభలో తీర్మానించాడు. కొన్ని సంస్థానములలోని ముస్లింప్రజలకుగల ఇక్కట్టులు వెంటనే తొలగిపోయేటట్లు చేయడం అవశ్యమనీ, చిన్నపెద్ద సంస్థానప్రాంతములను కలిపే ప్రభుత్వవిధానం ముస్లింప్రజలదృష్ట్యా పరిశీలించవలెను గనక దాని వివరములను ప్రభుత్వం తెలియజేయవలెననీ సభలో మరికొన్ని తీర్మానాలు చేశారు.

ముస్లిం రైల్వే నౌకర్లకు ఇమాం హితబోధ

కరాచి, డిసెంబరు 27:—
సమ్మెలలో, ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనములలో ముస్లిములు పాల్గొనరాదని ముస్లిం రైల్వేనౌకర్ల మహాసభలో నేడు అధ్యక్షుడు హసన్ ఇమాం ప్రకటించాడు. ముస్లిము నౌకర్లకు గల ఇబ్బందులను తెలియజేయడానికి, వారిలో సంఘీభావమును పెంపొందించడానికి మాత్రమే ముస్లింరైల్వే నౌకర్ల సంఘం ఏర్పడిందని ఇమాం స్పష్టీకరించాడు.

కడప

డిసెం 23:—శ్రీ యస్. కె. జెట్టూరు, ఐ. సి. యస్. గారు కడపజిల్లా కలెక్టరుగా నిన్నటి దినము డబుల్ యు. హెచ్. మిచ్చిల్ గారినుండి ఛార్జి పుచ్చుకొనిరి. మిచ్చిల్ గారు తిరుచునాపల్లికి జిల్లాకలెక్టరుగా వెళ్లిరి.

వైటెస్కుకు 10 మైళ్లలో రష్యను సేన

రాదోమిసిక్ రష్యను వశమైనది

మూస్కో, డిశంబరు 26:—
గొర్లోడోకు దిగువనున్న జర్మనుసేనలు వైటెస్కు వైపుగా అతివేగంగా పారిపోవుచున్నవి. వెల్లాచెద రైపోవుచున్నవి. గొర్లోడోకును రష్యనులు పట్టుకొన్న తరువాత రష్యనుసేన వైటెస్కుకు పోలోస్కుకు మధ్య నొకచోట జర్మనుసేనను తీవ్రంగా ఛేదిస్తోంది. వైటెస్కుకు పోలోస్కుకు మధ్యనున్న రైలుమార్గముపై రష్యనుసేన ఫిరంగులను శాల్పి అగ్నివర్షం కురిపిస్తోంది. వైటెస్కుకూడా రష్యనుల వశమైనట్లయితే, జర్మనులకు చాలా ఉపద్రవకరమే యగును. ఎందువల్ల ననగా, డ్నీపెరునగరంలో జర్మనుసేన పారిపోవుటకు ప్రోవయుండదు. అందువల్ల ఇచట రష్యనుసేన అతిభీకరంగా పోరాడుచున్నది. గొర్లోడోకు చుట్టుప్రక్కలనున్న ఊబి భూములను రష్యనుసేనలు దాటుటకు రష్యను ఇంజనీర్లు ఇచట వంతెనలను కూడా నిర్మించుచున్నారు. ఆ పూబిసేలలో గుర్రాలు కూడా దిగబడిమాయమైపోగలవు. అటువంటి ఊబిసేలలను రష్యనుసేనలు దాటుచున్నవి. ఇప్పుడు రష్యనుసేన వైటెస్కు నగరానికి యీశాన్యంగా 10 మైళ్ల దూరములో ఉన్నది.

వైటెస్కుకు - పోలోస్కుకు మధ్యనున్న ఇటిస్కా-పోలోస్కు వద్దనున్న జర్మను సైన్యరక్షణశ్రేణిని రష్యను లిప్పుడు భేదించుచున్నారు. జర్మనులకు చాలా నష్టమనుచున్నది. రష్యను పురోగమనమును జర్మనులు నిరోధింపజాలకున్నారు. రష్యను సేనలు రాత్రిపూటకూడా యుద్ధంచేస్తున్నాయి. రాత్రిపూట మంచు దట్టంగా కురియుచున్నప్పటికీ, యీ అరణ్య భూములలో సైబీరియానుంచివచ్చిన రష్యన్ సైనికులు తమకు అత్యల్ప నష్టముతో జర్మనులను ఓడించుచున్నారు.

రాదోమిసిలు రష్యనుల వశమైనది

కీవునకు యనుకూలద్వారా రాదోమిసిలకు దక్షిణంగా రష్యనుసేన ముందుకు చొచ్చుకొనిపోయి జర్మనుసేనను ఛేదించెను. రాదోమిసిలు రష్యను వశమైనది. ఇచట 4 జర్మను టాంకుడివిజనులు పటాపంచలుగా చెదరగొట్టబడెను. 15 వేల జర్మనులు హతులైరి.

నీప్రోపెట్రోవ్స్కునకు వైరృతిగాను, పోపోలువద్దను రష్యనులు తిరిగి విజృంభించినట్లుగా నేడు జర్మనువార్తాసంఘము ప్రకటించెను.

రష్యనులు తమ శీతకాలపు దండయాత్రను జిటామీరుప్రాంతంలో క్రిస్మసుపండుగనాడే ప్రారంభించిరని జర్మనురేడియో నేడు ఆదివారంరాత్రి ప్రకటించెను.

ఓర్టోనా మిత్రవశమైనది

సాన్‌విట్టోరువద్ద అమెరికనుసేన పురోగమనం

అల్జీర్సు, డిశంబరు 26:—
పెస్కారాకు 12 మైళ్ళ దూరంలో ఉన్నటువంటి ఇటాలియనురేవుపట్టణమగు ఓర్టోనా మిత్రసేనల వశమైనదని బడ్‌గ్లియో ప్రభుత్వాధీనమందున్న బారీలోని రేడియో గతరాత్రి ప్రకటించినది.

ఓర్టోనా వైరృతిమూలను పీఠభూములలో సంకులసమరం భీకరంగా జరుగుచున్నది. క్రిస్మసుపండుగరోజున అనగా 25 తేదీని కూడా యుద్ధవిరామం లేకుండా పైనికుల పోరాడుచుచేయుచున్నారు. ఇచట జర్మనుల రేవుస్థలమును చాలాభవనములను ధ్వంసంచేసి వెడలిపోవుచున్నారు.

అమెరికను పంచమసైన్యం సాన్‌విట్టోరు వద్ద కొంచెము ముందుకుపోయి ఒక పర్వతమును ఆక్రమించెను. జానికి దిగువగా సాన్‌విట్టోరుగ్రామం ఉన్నది.

తణుకులో కవిరాజ మహారాజ సన్మానములు

తణుకు, డిశంబరు 26:—
పండిత సత్యనారాయణరాజు గారి చే రచింపబడిన రామకృష్ణ ఐ. సి. యస్. ఆంగ్రంథము శ్రీ జయపుర మహారాజావారగు శ్రీ విక్రమదేవవర్మగారు అంకితము పొందిరి. ఆ సభను శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు జమీందారుగారు ప్రారంభము గావించిరి. శ్రీ జవ్వాది లక్ష్మయ్య జమీందారుగారు అధ్యక్షత వహించిరి. అప్పుడె శ్రీ జయపుర మహారాజావారి అధ్యక్షతను శ్రీ సత్యనారాయణరాజుగారికి 'కవిరాజ' బిరుదమొసగబడెను. మహారాజావారు కవిరాజుగారికి నూటపదహారు ఎకరముల భూమి నిచ్చి గౌరవించిరి. ఆ నాడె శ్రీ మహారాజావారు పశ్చిమగోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులు గంధి వెంకటరెడ్డి నాయుడుగారి తైలచిత్రము ఉన్మోచనము గావించిరి. ఆ సందర్భములో తణుకుపౌరులు శ్రీ మహారాజావారిని నూలు జతల ఎడ్లను పూన్చిన రథముపై ఊరేగించిరి. పదివేలమంది ప్రజలు ఉత్సవములో పాల్గొనిరి. శ్రీ మహారాజావారు సన్మాయ పీఠమునకు నూలురుంపాయ లాసంగిరి.

టెహరానులో చర్చిలు జన్మదినోత్సవం

చర్చిలు జన్మదినోత్సవంనాడు టెహరానులో జరిగిన విందులో మిత్రరాజ్యాల విజయము కోరుచు స్టాలినుగారు స్వస్థి వాక్యములు చెప్పిరి.

కడప మండల మద్య నిషేధ సభపై నిషేధం

రాజంపేటలో సభ జరుపరాదని మేజస్ట్రిటు ఉత్తరువు

రాజంపేట, డిశంబరు 26:—
మండల మద్యనిషేధ సభను నిషేధిస్తూ, రాజంపేట సబ్ మేజస్ట్రిటు నేడు క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 144 వ సెక్షన్ క్రింద నోటీసులను శ్రీ యస్. కృష్ణస్వామి (బారిష్టర్ కడప) మరి అదనంగా జారీ చేయించాడు. నేటినుండి డిశంబరు 31 వ తారీకులోగా రాజంపేట తాలుకాలో ఎక్కడా మండల మద్యనిషేధ సభ జరుపరాదని నోటీసులలోని ఆజ్ఞ.

జమ్మలమడుగు వాసి శ్రీ టి. నరసారెడ్డి గారి అధ్యక్షతను నేడుదయం రాజంపేటలో సభజరిగివుండవలసింది. మండలములోని వివిధప్రాంతాలనుండి అనేకమంది ప్రతినిధులు సభకు విచ్చేశారు.

అ. భా. ప్రకృతిశాస్త్ర మహాసభ

సర్ సి. వి. రామన్‌గారి సభాధ్యక్షత

హైదరాబాదు (నైజాం), డిసెంబరు 27:—
సర్ సి. వి. రామన్‌గారి అధ్యక్షతను నైజాం రాష్ట్రములో హైదరాబాదు నగరమందు అఖిలభారత శాస్త్రజ్ఞుల మహాసభ నేడుదయం టవునుహాలులో సమావేశమైనది. ఆతిథురు, అలహాబాదు, ఆంధ్ర, బరోడా, కాశీ మున్నగు విశ్వవిద్యాలయముల ప్రతినిధులు హాజరైరి.

కడపజిల్లా మహిళాసమాజం అసమ్మతి

కడప, డిశంబరు 24:—
కడప మహిళాసమాజము సభ్యులు మొన్నటిదినము కూడినసభలో రాబోవు జనవరి 1 వ తేదినుండి ఈ జిల్లాలో మద్యపాననిషేధ చట్టమును తొలగించుట ఈజిల్లా వీదల ఆర్థిక, సాంఘిక, నైతిక అభివృద్ధికి హానికరమనియు, ఈ జిల్లా ఇప్పటికే, ఇతర జిల్లాలకన్న ఆర్థికముగా చాల వెనుకబడినదనియు, ప్రభుత్వమువారు ఈ విషయమై పునరాలోచన సలిపి, మద్యపాననిషేధ చట్టమును తొలగింపకుందురని ప్రార్థించుచూ ఏకగ్రీవముగ ఒకతీర్మానమును ఆమోదించిరి.

ముద్దనూరు టపా దోపిడికేసు శిక్షితులకు జామీను

కడప, డిశంబరు 24:—
జమ్మలమడుగు సబ్‌డివిజనల్ మేజస్ట్రిటు గారివలన 20 వ తేది ముద్దనూరు తపాలసంచులు దొంగిలింపబడిన కేసు సందర్భములో శిక్షింపబడిన శ్రీయుత కె. సీతారామయ్య మరి 18 ఇతరుల పక్షమున శ్రీ యస్. రంగారెడ్డి ఎం. ఎల్. ఏ, గారు కడపజిల్లా సెషన్సు జడ్జిగారైన కె. ఎ పింటోగారి ఎదుట జామీనులుచేసిన మనవిపై అసీలుదారులైన ముద్దాయిల నందరిని జామీనుపై విడుదలచేయునట్లు నిన్నటిదినం ఉత్తరవు పాలించిరి.

నిడదవోలులో చెడుగుడు పోటీ నందెవములు

నిడదవోలు, డిసెంబరు 23:—
శ్రీ॥ శ్రీ॥ రా. బొమ్మకంటి రామమూర్తి శర్మ అండ్ జవ్వాది వెంకటాచలశాస్త్రి మెమోరియల్ చెడుగుడు పోటీ పందెములు నిడదవోలులో 6-1-44 వ తేదీ నుంచి ప్రారంభమగును. ఈ పోటీ పందెములలో ఈ సంవత్సరము ఆంధ్రదేశాలలోని వారందరును పాల్గొనవచ్చును. ఫైనల్సులో గెలిచిన వారికి రు 116/- లు విలువగల సిల్వరు కప్పులు ఇవ్వబడును. దరఖాస్తులు ఈ నెల 31 వ తేదీ లోగా ఈ మెమోరియలు జాయింటు సెక్రటరీ జనాబ్ డాక్టరు యం. ఏ. ఖాన్‌గారు, నిడదవోలు అని పంపవలెను.

ముస్లింరైల్వేపనివారి మహాసభ

కరాచీ, డిసెంబరు 26:—
అత్యవసర సమయము లన్నిటియందును రైల్వేలలో పనిచేయు మహమ్మదీయులు ప్రభుత్వమువారికి హృదయపూర్వకముగా సహాయము చేయవలెనని నేడు అ. భా. ముస్లిమ్ రైల్వేపనివారిమహాసభ నేడు తీర్మానించెను. రాజకీయ ఆందోళనలలోను సమ్మెలు మున్నగు ప్రభుత్వ వ్యతిరేక చర్యలలోను రైల్వేలయందలి మహమ్మదీయులు చేరరాదని తీర్మానము కోరుచున్నది.

స్టేటుకాన్సిలు సభ్యుడగు హుస్సేన్ ఇమామ్‌గారు సభకు అధ్యక్షత వహించుచు రైల్వేలలో ప్రమోషనుల విషయమున ఆంగ్లో హైందవులకు, క్రైస్తవులకును అభిమానము చూపబడుచున్నదనియు, పెద్ద ఉద్యోగములలో ఆంగ్లో హైందవులు చాల హెచ్చుగా నున్నారనియు చెప్పెను.

పాటకచేరీ

మదరాసు, డిశంబరు 27:—
మైలాపూరు నందకేశ్వరహాలునందు సంగీత పరిషత్తు సభ 28 వ తేదీ ఉదయం 8-30 గం. పురందరదాసు పదములు, క్షేత్రజ్ఞ పదముల పోటీజరుగును. 12 గం. సభ, 3-30 గం. బాయి రోమనారాలీగం గాత్రపాట 5-30 గం. సంగీతకలానిధి అరియకుడి రామానుజయ్యంగారి గాత్రం, పాపా వంకటామయ్యరు ఫిడేల, పాల ఘటు మణి మృదంగం.

దివ్యజ్ఞానసభ

అడయారులో దివ్యజ్ఞాన 68 వ వార్షిక అంతర్జాతీయ సభ ప్రారంభోత్సవం ఆదివారంనాడు 800 ప్రతినిధుల సమక్షమున డా॥ జి, ఎస్ అరండేలుగారు జరిపిరి.

ఎన్. త్రిలోకనాథుగారు స్వాగతోపన్యాసము నొసంగిరి. సి. జీవరాజదాస, డా॥ భగవాన్ దాసు మున్నగువారి సందేశములు చదువబడెను.

దివ్యజ్ఞాన సాహిత్యమునకు ఉద్గ్రంథములను రచించినందుకు సుబ్బారావు బంగారు పతకములు ప్రొఫెసరు జె. హెచ్. కజిన్స్ గారికి, భిక్షు అర్య అసంగాగార్లకు బహుకరింపబడెను.

యుద్ధానంతరం యూరోపు బర్మా ఫిలిప్పైనులందు దివ్యజ్ఞాన సమాజముల పునరుద్ధరణకు రూ 1000 ప్రత్యేకించబడెను.

రాత్రి రుక్మిణీదేవి గారి భరతనాట్య ప్రదర్శనం జరిగెను.

ఆంధ్రరాష్ట్ర మున్సిపల్ ఉద్యోగులసభ

గుంటూరు, డిసెంబరు 28:—
17 వ ఆంధ్రరాష్ట్ర మ్యునిసిపల్ ఉద్యోగస్థులసభ తాడేపల్లిలో 6, 7 జనవరి తేదీలలో జరుగును.

రాబోవు సభ, అనగా 18 వ ఆంధ్రరాష్ట్రీయ మ్యునిసిపల్ ఉద్యోగస్థుల సభ నంబూరులో జరుపవలెనని ఈ నగర ప్రతినిధులు కోరెదరు.

నర్సాపురం

డిసెంబరు 28:—స్థానిక పి. యస్. టవుసహోలుయొక్క నూతన కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు. ఎన్నిక ఉద్యోగి శ్రీ కళా సత్యనారాయణగారి అధ్వర్యమున నిన్న సాయంకాలం జరిగెను. ఈ క్రిందివారు ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు, రావుసాహెబు యర్రమిల్లి నారాయణమూర్తి పంతులు, కార్యదర్శులు: శ్రీ గుండా నారాయణమూర్తి, శ్రీ యర్రమిల్లి వెంకటరత్నంగార్లు, కార్యనిర్వాహకవర్గ సభ్యులు: శ్రీ కళా సత్యనారాయణ టి.వి. ఆర్. అప్పారావు, శ్రీ వంక సూర్యనారాయణ, శ్రీ పైడిమర్రి సూర్యప్రకాశరావు; దాట్ల రామరాజు, సి. ఎస్. ప్రకాశరావు.

నిన్న సాయంకాలం బోడ్డు గరల్సు హైస్కూలు ఎలిమెంటరీ స్కూలు వార్షికోత్సవ సందర్భమున శ్రీమతి కాంతాబాయి టాగెటు గారు బాలికలకు బహుమతులొసంగిరి.

క్రిస్టమస్ బహుమతులు

25% తగ్గింపు ధరలకు

E. P. N. S. ప్రైజు కప్పులు, ఫ్లవరువాజులు, డిన్నర్ గాంగులు, ఇంక్ స్టాండులు, కప్పు సాసర్లు, యెనామిల్ వస్తువులు, సిగరెట్ బాక్సులు, ఇంకా ఇతరమైన చిత్ర విచిత్రపు రోల్డుగోల్డు నగలు దొరకును.

జగన్నాథస్ ఫ్యాన్సీ క్రిస్టమస్ బజారు,

మేకపైన 52, వైట్ బజారు రోడ్డు, మదరాసు.

ఎనీమియా క్యూర్ (రిజిష్టర్డ్)

స్త్రీ, పురుషుల కుపయుక్తమగు బలవర్ధకామృతరాజము. ఇది పాండువు, ఉబ్బు, అజీర్ణము, గుండెదడ, లివర్-స్ప్లీనువలన కలుగు నిస్సత్తువ, పార్శ్వపుపొట్ట మొదలగు మహా ఉపద్రవకారణములను అమోఘముగా కుదుర్చును.

ఇది స్త్రీలపాలిటి కల్పతరువు. ప్రతి స్త్రీకు గర్భధారణయందును ప్రసవానంతర మందును సేవింపతగిన అమృతౌషధము. దీని సేవనవలన క్రొత్త రక్తము పట్టి జీవశక్తి, సౌందర్యము పెంపొందును. గర్భవతులు 7-వ మాసము నుండియు దీనిని ఉపయోగింపవచ్చును. ఎంత నిరాశచెందిన రోగికైనను 9 రోజులలో తప్పక ప్రాణము నిచ్చును.

40 రోజుల ఔషధము రు. 2—8—0

ధన్వంతరి ఔషధాలయం, కాకినాడ.

TH 4295

రైతుయొక్క రాబడి వృద్ధికావాలి

వడ్డీవ్యాపారులవలలలోనుంచి పేదరైతులను తప్పించాలి

13 ఆంధ్రరాష్ట్రసహకారమహాసభలో శ్రీ వా. వేంకటరంగయ్యగారి ఉపన్యాసం

రాజంపేట, డిశంబరు 27:— నేడిచ్చట సమావేశమైన 13 వ ఆంధ్రరాష్ట్ర సహకార మహాసభకు అధ్యక్షతవహించుచు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు ఈ విధముగ ఉపన్యసించిరి:—

ఇన్ని సంవత్సరాలనుండి ఈ ఉద్యమాన్ని నడపడంవల్ల మనకు కలిగిన అనుభవం మూలంగా ఎన్నో విషయాలు మనకు స్పష్టమైనవి. ఇందులో కొన్నిటిని మాత్రము సూచించడము అవసరము.

కొంతవరకు, సహకారసంఘాలలో— ముఖ్యముగా పల్లెలలోని సంఘాలలో—కనిపిస్తుండ్డే లోపాలకు ఈ సంఘాల నాయకత్వము శ్రీమంతులు, గొప్ప భూస్వాములు మొదలగువారి హస్తగతము కావడము కారణమేమోనని తోచుచున్నది. గ్రామాల్లో సాహుకార్లని పెప్పతగ్గధనికులు ప్రత్యేకముగా ఎవరూ లేరు. రైతులే వడ్డీవ్యాపారము చేస్తూ ఉంటారు. సామంతులగు రైతులు పేదరైతులకు ఋణాలివ్వడము, అధిక వడ్డీలను వసూలుచేయడము, ఋణాలు తీసుకొన్నవారిచేత వెట్టిచాకిరీ చేయించుకోవడము మామూలు, రైతులందరూ ఒక వరానికి చెందినవారనుకోవడము గొప్పపొరబాటు. వారిలో తరతమభేదాలున్నవి. ఋణాలియ్యగల గొప్ప రైతుల దాస్యాన్నుండే సామాన్యరైతులను విడిపించవలసి వున్నది. కాని, గ్రామసంఘాలనేకాలలో వడ్డీవ్యాపారము చేసే రైతులు సభ్యులు కావడమే కాకుండా కార్యనిర్వాహకులు కావడము జరుగుతున్నది. నీకి దృష్టభము పేరు; సామాన్యరైతుల దృష్టభము వేరు. సంఘము బాగా పనిచేయడము, దాని మూలముగా సామాన్యులు బాగుపడి రమ అధీనంలోనుంచి వెళ్లిపోవడము వీరికంత రుచించదు. సంఘాలలో పార్టీలు ఏర్పడడము, ఎన్నికలలో తగాదాలు రావడము, బినామీ వ్యవహారాలు పెరగడం, సంఘాలలో పలుకుబడి సంపాదించి దానిని సహకారంతో సంబంధములేని రాజకీయాలకై వినియోగించడము మొదలైనవి పాలన్నీ చాలారకు వీరి మూలముగానే కలుగుతున్నవి. అధికంగా వీరికి సంఘం అవసరంలేదు. ఈ ప్రమాదమునుండి సంఘాలను ఏలాగు రక్షించడమో సహకారు లందరు ఆలోచించతగ్గ విషయం.

ఆదాయం వృద్ధికావాలి

(అ) నలభై సంవత్సరాల అనుభవం మూలంగా మనం నేర్చుకొన్న విషయం మరొకటి కలదు. చౌకవడ్డీలకు ఋణాలను లభింపచేయడం ఒక్కటే ఉద్యమంయొక్క ప్రధానోద్దేశంగా ఉండకూడదు. సంఘంలోని ప్రతిసభ్యునియొక్క మొత్తపు ఆదాయం వృద్ధికావడమున్నూ, ఆ ఆదాయం సద్వినియోగం కావడమున్నూ ప్రధానోద్దేశాలుగా ఉండవలెను. ఈ మార్పు చాలా అవసరం. సహకార సంఘాలు ఋణాలు ఇవ్వడమే కాకుండా, ఇచ్చిన ఋణాలను ఆదాయం హెచ్చే సదుపాయాలకై వినియోగం అయ్యేటట్లు చూడవలసి వున్నది. ఈ వినియోగానికే ఇకమీదట అగ్రస్థానం కల్పించవలెను. పరతతి దీనికొక అంగమన్న భావం వ్యాపించవలెను.

రైతుయొక్క ఆదాయం హెచ్చు అనుటకు కష్టపడి పండించిన పంటలను చక్కైన ధరలు వచ్చువరకు దాచి ఉంచుకోవడం అవసరం. ఈ అంశంలో యిప్పుడిప్పుడు కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి. పంటబోమీసంఘాలు, పంటను విక్రయించు సంఘాలు కొన్నిప్రదేశాలలో స్థాపింపబడ్డవి. ఇట్టి సంఘాలు చక్కగా పనిచేయుటకు కావలసిన వసతుల నన్నిటిని కల్పించవలసియున్నది.

సంపాదించిన ఆదాయాన్ని లాభకరంగా ఖర్చుపెట్టే పద్ధతులనుకూడా మనరైతులు అవలంబించవలసి యున్నది. తమకు కావలసిన వస్తుసామగ్రిని సామూహికంగా కొనుగోలు చేయడం ఈపద్ధతులలో ప్రధానమైనది. ఇందుకుగాను స్టోర్సుసంఘాలు కావలసియున్నవి. కాని అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా స్టోర్సుసంఘాలను స్థాపించవలసిన అవసరం లేదు. మామూలుసంఘాలే ఈపనికూడా చేయవచ్చును.

ఇతరశాఖలసహకారం అవసరం

(ఇ) ఈ ఉద్యమం ప్రభుత్వంవారిచాయకత్వానే నడవవలెనా? అది లాభకరమేనా, కాదా అనే విషయం చర్చించడం అనవసరం. కాని యీ సందర్భంలో మనం గమనించవలసింది మరొకటి యున్నది. ప్రజల అభివృద్ధికొరకై ప్రభుత్వంవారు సహకారశాఖనే గాక మరికొన్ని శాఖలను నిర్మాణంచేసియున్నారు. వ్యవసాయశాఖ, పారిశ్రామికశాఖ, ఆరోగ్యశాఖ వీటిలో ముఖ్యమైనవి. కాని ఇవన్నీ కలిసి, పరస్పర సంబంధంతో పనిచేయుటకు బదులు ప్రత్యేక ప్రత్యేకంగా పని చేయడంచేత వీటిమూలంగా కలగవలసినంత లాభం ప్రజలకు కలగడం లేదు. వీటినన్నిటిని కలిపి పనిచేసేటట్లు చేయగల సంస్థ ఒకటి ప్రతి గ్రామమందుగాని, కొన్ని గ్రామాల సముదాయంలోగాని ఏర్పడవలసి ఉన్నది. సహకారసంఘమే అట్టి సంస్థ కావడం సబబు. సామాన్యగృహస్థుల సౌఖ్యాన్ని వృద్ధిచేయడమే దీని ఉద్దేశం కావడంచేత, వ్యవసాయాది శాఖలను ఇందుకై సాధనాలుగా ఉపయోగించుకోవడం దీనికి కర్తవ్యం. భూమితనఖాబ్యాంకీలు యిప్పటికే కొన్ని సందర్భాలలో వ్యవసాయశాఖవారి సహాయాన్ని పొందుతున్నవి. గ్రామంలోని వ్యవసాయపద్ధతులలోను కుటీర పరిశ్రమల స్థాపనలోను ఆరోగ్యవిషయములలోను ఏలాటిసవరణ లవసరమో కనుగొని, తదనుసారంగా ఒకప్రణాళికను తయారుచేసి, ప్రణాళికప్రకారం సంఘసభ్యుల జీవితవిధానాన్ని మార్చడానికి సహకారసంఘం ప్రయత్నించవలసియుంది.

"పైన పుదాహరించిన విషయాలనుబట్టి సహకారసంఘాలు చేయవలసిన పని ఉప్పటికంటె ఎన్నోరెట్లు అధికం కావలసి వున్నదని స్పష్టం అవుతున్నది. పట్టుదలతో ఈ పని లన్నిటిని చేయుటకు అవి పూనవలెను. వాటియొక్క దృష్టి విశాలం కావలసి వున్నది. ఇన్ని పనులను చేయడానికి వాటికి శక్తి సామర్థ్యాలున్నవా అన్న సందేహానికి అవకాశంలేదు. దృష్టి మారినప్పుడు శక్తికూడ లభిస్తుంది. స్వరాజ్యాన్ని సంపాదించి, ప్రజాప్రభుత్వవిధానాన దేశాన్ని పరిపాలించడానికి సిద్ధపడివున్న మనలో సహకారోద్యమాన్ని నడుపుటకు కావలసినశక్తి సరిపడలేదని చెప్పడం హాస్యాస్పదం.

యుద్ధం మూలంగా అన్నిపదార్థాల యొక్క ధరలు విపరీతంగా పెరిగినవి. ఈ కారణంచేత ఇదివరలో ఋణబాధను అనుభవిస్తున్నవారిలో కొందరు ఋణవిముక్తులయ్యారు. వాయిదామీరిన అప్పులమొత్తం తగ్గింది. కొందరురైతులకు ధనం కూడబెట్టుకొనే అవకాశం కలిగింది. ఇదంతా శుభసూచకం. ఋణాలు తీసుకోవలసిన అవసరం తగ్గింది. సాహుకార్లు తక్కువ వడ్డీకి అప్పులియ్యడానికి సిద్ధపడడంచేత మామూలుగా సంఘాలలో అప్పుతీసుకొనుచుండినవారు కొందరు సాహుకార్లవద్దకు వెళ్లుచున్నారు. రాష్ట్రీయబ్యాంకీలో, జిల్లాబ్యాంకీలలో, కేంద్రగ్రామతనఖాబ్యాంకీలో నిధులసామ్మ చాలా ఎక్కువగా ఉన్నది. దీనిని ఏలాగు వినియోగించడమో వారికి తెలియకుండా ఉన్నది. దీనిమూలముగా ఏలాటి ప్రమాదం కలగకుండా ఉద్యమం నడపవలసిన అవసరం ఏర్పడ్డది. కొన్ని సంవత్సరాలక్రిందట నిలవసొమ్ము ఎక్కువగా వున్నప్పుడు ఏవో కొన్నికొన్ని సదుపాయాలను చూపించి సంఘసభ్యులచే అనవసరంగా ఋణాలు చేయించడం జరిగింది. ఆలాటిది జరగకుండా నిజమైన అవసరాన్ని గమనించి అప్పులివ్వడం పుత్తమమార్గం, ఆ సెంట్రల్ బ్యాంకీలు నిశ్చయం చేసుకోవలెను. శాశ్వతలాభం కలిగించే భూమితనఖాలు, బావులు మొదలగువాటికే ఎక్కువగా ఋణాలిచ్చుట మేలు.

ధరలు పెరగడంచేత మరొక సూర్పుకూడ కలిగింది. స్టోర్సుసంఘాలు అనేకచోట్ల స్థాపింపబడ్డవి. స్టోర్సుపుద్యమం మనదేశంలో సాగవున్న ప్రతీతి ఇదివరకు వుండేది. కొంతవరకు ఆప్రతీతి నిరాధారమైనదని ఏర్పడ్డది. ఇదికూడా ఒక శుభసూచకమే కాని ఇది తాత్కాలికపు మార్పా, శాశ్వతమైన మార్పా, అనే విషయం ఆలోచించతగ్గది. దీనిని ఏలాగైనా శాశ్వతం చేయడానికి సహకారాభిమాను లందరు పని చేయవలెను.

యుద్ధవల్లకలిగిన మార్పులు

యుద్ధమూలంగా కలిగిన మూడోమార్పు—చేనేత మొదలగు పరిశ్రమలు సహకారధ్యేయాల ననుసరించి నిర్మాణంకావడం చేనేతసంఘాలు ఎన్నోరెట్లు ఎక్కువ అయినవి. వీటికిని ఇటువంటి యితరసంఘాలకును సెంట్రల్ బ్యాంకీలు ఎక్కువగా అప్పులిస్తున్నవి. వీరు తయారుచేసే వస్తువులు పైన్యోపయోగానికై ప్రభుత్వంవారే అధికంగా కొనడంచేత ఇవి లాభకరంగా పనిచేస్తున్నవి. కాని ఇచ్చటకూడా మనం గమనించవలసిన విషయం ఒక్కటి యుంది. ఈ అడవాలికి తాత్కాలికమైనదా? లేక ఈ పరిశ్రమలు శాశ్వతంగా నిలబడేనా, అనే విషయం శాశ్వతంగా నిలబడడమే మన మంతా కోరతగ్గది. లక్షలకొద్దీ ధనమును వీటిలో ఇప్పుడు పెట్టుబడి పెడుతున్నాం. యుద్ధం ముగియగానే యీపరిశ్రమలు అంతరించేటట్లయితే ఈద్రవ్యమంతా నష్టం కావడమేకాకుండా, నిరుద్యోగసమస్య అతితీవ్రమై, దేశంలో సంక్షోభానికి కారణం అవుతుంది. కాని ఇవి శాశ్వతంగా నిలబడడానికి కేంద్రప్రభుత్వంవారి దృష్టం పూర్తిగా మారవలెను యుద్ధానంతరం విదేశవస్తువులను దేశంలోకి రానీయకుండా ప్రభుత్వంవారు యీ పరిశ్రమలను రక్షించవలసి వుంటుంది. ఇంతేకాక మనదేశంలోని మిల్లులు పోటీయందికూడ వీటికి సంరక్షణ అవసరం.

యుద్ధమూలంగా మరొకలోటుకూడ బయల్పడ్డది. దేశంలోని నలభైకోట్ల జనులకు కావలసిన ఆహారపదార్థాలను సమగ్రంగా మనం పుత్పత్తిచేయలేకవున్నామని తేలింది ఈలోపం శాశ్వతంగా పూరింపబడుటకు ఎక్కువభూములను వ్యవసాయయోగ్యం చేయవలసివుంది. ఈపని చాలవరకు సహకారసూత్రానుసారంగా చేయడం శ్రేయం. లేకుభూములను, వలసలకు, యోగ్యాలగు భూములను వ్యక్తులకు పట్టాలక్రింది ఇయ్యడం మాని, సహకారసంఘాలను వ్యవసాయం చేయించడం పుత్తమమార్గం. గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో ఏజెన్సీ ప్రాంతాలు వలసలకు ఎంతో యోగ్యంగా వున్నదనిన్నీ, వాటిని అభివృద్ధిచేయడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారని కొన్ని రోజుల క్రిందట శ్రీకొండి రామమూర్తిగారు ఆంధ్రవిశ్వకళాపరిషత్తు స్నాతకోత్సవ సమయాన చెప్పియున్నారు. ఈ ప్రయత్నం సహకారసంస్థలద్వారా జరుగునట్లు పుద్యమాభిమాను లందరూ కోరవలసియున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, డిసంబరు 27:—

(681 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెడిక్ పప్పు		
,, ,, ,,	70-0-0	71-4-0
తేనుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చొప్పున్నరకం		157-0-0
ఎక్స్‌పెల్లర్ (Inclusive of sales tax) Rs.		164-0-0
పెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		18-12-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		215-0-0
చక్కెర		
కాన్పూరు	45-15-3	47-1-0

TIMES HAVE CHANGED!

Time Keepers THEN & NOW

రోజులు మారినవి

మునుపటి, నేటి గడియారాలు!

వేళ తెలిసికొనుటకు పూర్వము క్రీస్తుపూర్వం 600వేండ్లక్రిందట సన్‌డయల్ అనే సాధనం ఉపయోగించేవాళ్లు. తరువాత రానురాను యీసాధనాలు ఒక్కొక్కటిగా మారిపోయి, తదనుక్రుతానుభవఫలితంగా నేడు నిర్దుష్టమగు "వెస్ట్ ఎండ్" గడియారముల లోనికి దిగినవి.

న్యూ పాలిష్ "ఐ"
నికెల్ సిల్వర్ కేసు ... రు. 62
ఎనర్‌మైజ్ స్టీల్ ... ,, 71
18 క్యా॥ పాలిష్ గోల్డు ... ,, 197

గేట్-లూప్ రెస్టాంగ్యులర్
18 క్యా॥ పాలిష్ గోల్డు ... ,, 304

రకాలు సరిగా లేనందున, ప్రకటించిన రకాలన్ని మేము సప్లయి చేయుశక్తులోవున్నవి. కాని మాస్టాకులోవుండిన సాధ్యమైనంతవరకు అర్డర్లు ప్రకారం గడియారాలు పంపబడుచుండును.

వెస్ట్ ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH Co
Bombay · Calcutta

రిలయన్సు

స్త్రీల వైజు

రిస్టు వాచీలు

రోల్డుగోల్డు కేసులు

ప్లెయిన్ లెస్ స్టీల్ బ్యాక్

స్విస్ లివర్ మూమెంట్సు. 15 జూయల్సు గలవి.

టానూ లేక రెక్టాంగ్యులర్ ఆకారములు

ఖచ్చితము గ్యారంటీ యివ్వబడును.

రు. 65.

వ్రాత పూర్వకమైన రెండు సంవత్సరముల గ్యారంటీ.

Orr & Sons Ltd
MADRAS, OOTACAMUND, RANGOON.
POST BOX No 317 MADRAS

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పిటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, సమస్తవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలాంస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.



రాయల్ ఇండియన్ నేవీ

ఈసర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగానున్నవి:

		ప్రారంభజీతం.	విద్యార్హత.	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి(సిగ్నల్స్)	రు. 60	6-వ ఫారం	17½నుంచి 24 సం॥
రైటరు ...	రు. 60	,,	17½నుంచి 26 సం॥
స్టీమెన్ ...	రు. 40	4-వ ఫారం	17½నుంచి 24 సం॥
బ్లాక్స్ ...	రు. 40	,,	,,

అలవెన్సులు:—భోజనము, దుస్తులు, ఉనికివగైరాలు ఉచితము.

పూర్వానుభవం అక్కరలేదు.

యితర వివరాలకు వ్రాసుకోనుడు:

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,

చెంగల్పట్టు, కోయంబత్తూరు, తిన్నవెల్లి, వెల్లూరు, బళ్లారి, కన్నూరు, తిరుచినాపల్లి, విశాఖపట్టణం. బెజవాడ, కడప, మదురై,

మీ ఫౌన్‌టెన్ కలములకు రేడియో సిరాలను మించినది లేదు.

స్టేషనరీ వర్తకులందరి వద్దను దొరుకును.

ఉత్తర సర్కారులకు ఏజంట్లు:

శ్రీపాద రామయ్యగారు బి. ఏ.,

కాకినాడ.

మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

కార్బోలో

చాల సంరక్షణి

విత్తనము శీఘ్రము మలబంధ కరము, ఉబ్బసము, పుని దూలము, పొట్ట బ్రళయను, యాతనలు, తేళ్ళ కంటి కోళ్ళ మలము నివారించునట్టి దంతోత్పన్నిని మళ్ళాయక మగా శేయుచున్నది. విత్త లను బలాత్కారముగాను, బాధ్యతనలేకుండాను శేయు చున్నది.

బాక్సు ఒకటి రూ. 1

పిల్లలకు ఉచితము

కార్బోలో—ది ఆర్థరిక్ కెంబర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలకత్తా, 250, మద్రాసు

స్టాకిస్టులు:—కాపా అండు కంపెనీ, మద్రాసు

ఇతర దుకాణాలలో అన్ని మందులమ్మే దుకాణము.

జ్ఞానోదయ మెడికల్ హాల్

అన్ని మెడికల్ అండ్ సర్జికల్ సామానులు

జ్యాన్సీ లివర్ రిస్టు వాచి రూ. 15

సరియైన టైటుమాపుకు, 10 సంవత్సరాల గ్యారంటీ క్రోమియంతో కూడిన 16/- రిస్టు వాచీ. రూ. 16/- 15 సంవత్సరాల గ్యారంటీ గల రోలుగోల్డు స్టైలిష్, 6 జాయింట్ల గలది రూ. 18-0-0 స్త్రీల మోడల్ రు. 19-8-0 పోస్టేజి 0-12-0 కంటే గడియారాలు బాగోలేకపోతే కొనుగోలుకు పోస్టేజి ఉచితం. ఒక భాగోభాగము బయటపడ్డాయి, ఒక బాంబుకేసు కలదు, ప్రతి ఆర్డరుతో ఉచితం. ఇంగ్లీషులో వ్రాయుము.

JUBILEE WATCH CO.
Post Box No. 12203. Calcutta. (A. P.)

కావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణాను, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీ మరతులకు వ్రాసుకొనుడు.

The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-3(2-85

నియో-పరోల్

కీళ్ళనొప్పి, వాతము బలపరచును. అతి పెట్టింపు కూడా వుపశమనము. తక్షణ ఉపశమనము. ఇది రంగులో బటమిస్సు, ఖనిజాలతో కూడిన పూర్తిచేయి టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందింపజేసి, రోగికి మామూలుగా వెంటనే మార్పును కలుగజేసి, పైత్యాన్ని చేకూర్చును. (1)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210,
Calcutta.

హోల్‌డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

గుట్టుం మార్కు అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది

అహ్మదాంజనా డిపో, బెంగుళూరు సిటి.

మద్యపాన నిషేధ సభ

1-వ పేజీ తరువాయి

సన్మానసంఘ నివేదిక

మద్రాసు మద్యనిషేధ కమిటీవారి రిపోర్టులో ఈక్రింది హెచ్చరికలు తెలుపబడినవి:- చెన్నరాష్ట్రంలోని నాల్గు జిల్లాలలోనూ మద్యనిషేధాన్ని హఠాత్తుగా రద్దుచేసి మద్రాసు ప్రభుత్వం ప్రజలకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రజలు క్రమంగా తమ వ్యతిరేకాభిప్రాయాన్ని వ్యక్తంజేస్తున్నారు. ప్రజాభిప్రాయం రద్దుచట్టానికి ఏమాత్రం అనుకూలంగా లేదని ప్రభుత్వానికి చెల్లించుట మేము గాఢసంకల్పం. ఆయా జిల్లాలనుంచి ప్రభుత్వచర్యను ఖండిస్తూ వేలకొలది జనం సంతకాలుచేసి మహజర్లు పంపుతున్నారు. ఇందులో పక్షభేదాలకు తావులేదు. కడప జిల్లా కమిటీలో కాంగ్రెసు, లీగు, జస్టిసు పక్షంవారు అంతా కలసి పనిచేస్తున్నారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, రాజంపేటలలో తాలూకాసంఘాలేర్పడినవి. స్థానిక సంస్థలు తమ అసమ్మతిని తెలుపుచున్నవి ఇంతవరకు ప్రభుత్వచర్య అన్యాయమని ప్రజాభిప్రాయం తేలిపోయింది. ఇక దానికి వ్యతిరేకంగా వర్తిస్తే ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం లక్ష్యంచెయ్యనట్లే అవుతుంది. ప్రభుత్వం లక్ష్యంచెయ్యకపోవచ్చు, వెంటనే మన కృషికి ఫలితం కనిపించకపోవచ్చు, అల్లుపాకలు తెరవవచ్చు, మన ప్రచారాన్ని దృఢసంకల్పంతో సాగించవలసిందే.

ప్రారంభోపన్యాసం

మద్రాసు ఖాదీ అస్వస్థులై యున్నందువల్ల మాల్వీ అబ్దుల్ రజాక్ గారు సభను ప్రారంభిస్తూ ఇట్లా చెప్పారు:—

మద్యపానాన్ని ఖురాన్ ఒప్పుకోదు. మద్యపానం మహాపాపంగానే ముస్లింలు పరిగణిస్తారు. అల్లాంటి మద్యపానాన్ని తిరిగి ప్రభుత్వం ప్రారంభిస్తున్నారని నేను విచారిస్తున్నాను. అల్లాంటి ప్రభుత్వచర్యను ఖండించటానికి మీరంతా సమావేశమవటం నాకు సంతోషం. నా ముస్లిం సోదరులు తగినంతగా ప్రభుత్వ చర్యను నిరసించటం శుభదాయకమని నా విచారం. మద్యపానం మహాపాపం కనుక ప్రజ అధఃపతనమై పోయిందని ప్రవక్త బోధించెను. వారిని వుద్ధరించటం మనధర్మం. ప్రభుత్వం గూడా పునః తమచర్యను విచారిస్తారని నా అభిప్రాయం. ముసల్మాను లంతా దీక్షతో మళ్లీ కల్లుపాకలు తెరవకుండా పని చేయాలని నా విన్నపం.

శ్రీ భీమారావు (ఎం ఎల్. సి) గారు, శ్రీ వెంచయ్యగారిని అధ్యక్ష స్థానానికి ప్రతిపాదించగ శ్రీ భూపరాజు అయ్యంగారి సాకీబహదూర్ అబ్రహమ్‌గారలు బలపరచారు అనంతరం అగ్రవక్తలు మన శాసనకర్తలు నిర్బంధమువందున్నంతకాలము మాట్లాడగూడదని తాము పూనినప్రతిజ్ఞ నిష్ఫలము ధ్వంసము చేయవలసివచ్చెనని తెలిపి ఆధ్యక్షోపన్యాసము కొనసాగెను.

ఆచారములకు విరుద్ధము

ప్రభుత్వమువారు సంకల్పించుచున్న పని ఆచారములకు, సత్సంప్రదాయములకు విరుద్ధము. అన్ని తరగతుల ప్రజల తోడ్పాటుతోను ముఖ్యముగా కార్మికుల తోడ్పాటుతోను మద్యపాననిషేధ శాసనమును గావించితిరి. సంఘమును పునర్నిర్మించి, అభివృద్ధిచేయుచు శాసనమును క్రైస్తవులు మహమ్మదీయులు సమర్థించిరి. గవర్నరు శాసనమునకు అనుమతి యొసంగెను. ఇట్టి శాసనమును రద్దుచేయుట యెంతమాత్రమును సమంజసము కాదు. దానివల్ల యెట్టిలాభములు కనబడి యుండి లేదు. ప్రజలకు మద్యనిషేధము చాలామేలు చేసెనని అధికారులు అంగీకరించి యుండిరి. ప్రజలు చట్టమునకు విరుద్ధముగా చేసినందు ప్రభుత్వమువారు రహస్యమున్నారు. కాని ప్రభుత్వమునకు చట్టములయెడల నెట్టి ఆగౌరవ భావము కలదో యిప్పుడు వారు ప్రజల యిష్టము లేకుండ చేయదలచుచున్న పని వల్ల స్పష్టమగుచున్నది. దానిని రద్దుచేయవలసిన అవసరము గూడ కనబడుటలేదు.

నమ్మకద్రోహము

ఈ శాసనమును రద్దుచేయుట నమ్మకద్రోహమగునని, 93 శాతము వ్యక్తించిన గవర్నరు అభిప్రాయము స్వీకరించినప్పుడు అన్నట్లున్న ప్రభుత్వమువారు చేయుచున్న పనిని వారు సాగింతురని తలపబడెను. పూర్వ ప్రభుత్వములు చేసిన తప్పులను తాము సాగింతురని చాల రాష్ట్రముల గవర్నరులు మరియు బొంబాయి గవర్నరు సర్ జాన్ కాల్విల్లీ గారు ప్రకటించియుండిరి. దీర్ఘవిచారణ జరగినమీదట, అన్నిపార్టీల తోడ్పాటుతో గావించిన ఈ శాసనమును రద్దుచేయుట పూర్వప్రభుత్వము చేయుచుండిన పనిని సాగించుటయగునా? ప్రజల క్షేమమునకు ఈ శాసనము రద్దు చేయుట అవసరమగునా? ఈశాసనమును ప్రజాప్రతినిధి ప్రభుత్వము రద్దుచేసినను తప్పేయనును ప్రజలతోడ్పాటు లేని ప్రస్తుతప్రభుత్వము దానిని రద్దుచేయుట ఇంకా తప్పు. అదిగాక మద్యనిషేధమువల్ల లాభము కలుగునని ప్రజలు అమ్మకపు పన్ను కంగీకరించిరి కనుక ప్రభుత్వమువారు చేయనలచుచున్న పని నమ్మకద్రోహమని చెప్పవలసియున్నది.

మద్యపాననిషేధ విషయమున పాశ్చాత్యుల భావమునకును భారతీయుల భావమునకును చాల భేదము కలదు. మద్యపానము పాపమనియు, త్రాగువారు పతితులనియు భారతీయులు తలచుచున్నారు. హరిజనుల నడ్డగించుటకు మద్యపాననిషేధము ప్రథమ చర్యగా తలంపబడుచున్నది. వారు చేయదలచుచున్న పనికి నిజమైనకారణ మేమో తెలుపక, ప్రభుత్వమువారే వేరొకటి చెప్పిరి.

వివాదములకు కారణ మగును

ఎట్టిస్థితులలోనైనను ప్రభుత్వమువారు చేసిన పని అసమర్థనీయమే కాని ప్రస్తుత సమయమున పని మరింత అసమర్థనీయము. వివాదములు మాని యుద్ధప్రయత్నమునకై తోడ్పడవలెనని మనలను కోరుచున్నారు ఇట్టి వివాదములకు అవకాశ మొసంగకుండు బాధ్యత ప్రభుత్వమువారికి లేదా?

ప్రభుత్వచర్యయెడల దేశములో యెంత అసంతృప్తి ప్రబలియున్నదో ప్రకటించుటకు మనము సమావేశమైయున్నాము. అందోళనచేయుట పరదాయై మనమిచ్చుట సమావేశము కాలేదు. ప్రభుత్వ చర్యవల్ల మనము మన అసమ్మతి ప్రకటింపక తప్పదయ్యెను. ప్రభుత్వమువారు విన్నను సరే, వినకపోయినను సరే మన అసమ్మతిని ప్రభుత్వమువారు పరకుచేయక పోవచ్చునని మనము గ్రహింతుము గాక!

స్వాగతోపన్యాసం

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ కె. భాష్యం గారు సభికులకు స్వాగతమిస్తూ ఇలా ప్రసంగించారు:

"సభికులందరికీ, ప్రేక్షకులెల్లవకు సుస్వాగతము. రాజధానిలోని లక్షలాది జనసమూహానకు అత్యంత హానికరమైన ఒక వైపరీత్యం జూపుకించిన సమయంలో మన మిక్కడ సభ చేరియున్నాము. మద్యనిషేధ శాసనంవల్ల కొంత మేలే కలిగిందని ప్రభుత్వం ఇదివరలో ప్రకటించివున్నది. అయినప్పటికీ హఠాత్తుగా సర్కారువారు ఆశాసనాన్ని రద్దుచేసివేశారు. ప్రజలకు అలోచించుటాని అభిప్రాయం ప్రకటించడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. కల్లుసుంతలు, బుంగలు నేకరించడానికి ఎంత సమయం అవసరమో, అంతే సమయం కేటివుంచి, గబుక్కున కల్లుగిడ్డంగు లన్నిటినీ తెరిపించేశారు. నాలుగుజిల్లాల ప్రజలపట్ల ఇది మహాపరాధం.

"ప్రభుత్వం అవలంబించిన ఈ అన్యాయపుచర్యపై ప్రజాభిప్రాయం అసమ్మతిని ప్రకటించడానికి కూడా వీలులేకుండా రాజధానిలోని వివిధ ప్రాంతములలో అధికారులు సభలను నిషేధిస్తూ వున్నారు. ఒక్క చెన్నపట్నంలో మాత్రమే ఇంతవరకు ఆటంకం జరగలేదు. ఈ నిషేధముల మూలాన ప్రజాభిప్రాయం ఎంత గట్టిగా ప్రకటన కావలెనో అంత గట్టిగా ప్రకటన కావడం లేదు. నిజానికి అన్నిసంఘముల పెద్దల వాక్కులు, స్వయితసంస్థలు, రాజకీయవాదుల బృందములు సర్కారువారి ఈ చర్యను సంపూర్ణంగా నిరసించినవి.

"యుద్ధసమయమైన ఈ తరుణంలో ప్రజాభిప్రాయాన్ని అణుమాత్రం పాటించక గవర్నర్ ప్రవర్తించడం ఆశ్చర్యకరంగా వున్నది. ప్రభుత్వం ఇప్పుడు మాట్లాడక వూరుకుంటే, ప్రజలు ఆ వైఖరిని తప్పక అపార్థం చేసుకుంటారు.

ఆచరణయోగ్యమగు కార్యక్రమాళిక కావలెను

"మద్యనిషేధం తిరిగి అమలుజరగవలెనని మనం తలపెట్టిన ఈ ఉద్యమం సఫలంకావలెనంటే మనం ఏర్పాటుచేసే కార్యకర్తల సంఘం (కమిటీ) నక్కగా పనిచేయవలెను. చెన్నపట్టణమునకే గాక ఇతర మండలములపను అది ప్రాతినిధ్యం కలిగించవలెను. దాని కార్యక్షేత్రం విశాలవ్యాప్తమై వుండవలెను.

"ఈ సమస్యలో రాజకీయములను బలపరిచిన తెల్పి దూర్చేవారితో కమిటీకి ప్రసక్తి వుండరాదు. అందరము కలసి చట్టవిరుద్ధముగాని పద్ధతిని, శాంతియుతముగా ఆందోళన సాగించవలెను. అవసరమైనయెడల ప్రభుత్వమును మనము అర్థించవలెను. సర్కారు పని విన్నవించుకొనవలెను. ఎట్లు యిచ్చటనున్న అభిప్రాయము సక్రమమని తీర్చుటకై మన సంకల్పము నెరవేరవలెను. అదే మనకోరిక.

"ఇందలి విషయము అతి ముఖ్యమైనది. లక్షలాది ప్రజల జీవనములకు సంబంధించిన విషయక ప్రతిష్ఠకోసం మనం పాటుపడి కార్యసిద్ధికి భంగం చేకూర్చరాదు."

తీర్మానం

ఈ దినున తీర్మానం సభలో డా॥ నియంతుల్లా, పదరాజు మేయరు ప్రతిపాదింపగ, కె. భాష్యంగారు బలపరచగ, పలువురు ఆమోదించుము మాట్లాడిన పిమ్మట ఏకగ్రీవంగా అంగీకరించబడెను.

"అధ్యక్షనిషేధచట్టాన్ని రద్దు చేయుచు ప్రభుత్వంవారు గావించిన క్రొత్తచట్టాన్ని సభ తీవ్రంగా ఖండిస్తున్నారు. క్రొత్త రద్దుచట్టం ప్రజలకు వినాశకరం. మద్యనిషేధం అమలుపరచుటలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేశారు. ఎక్కడో కొద్దిమంది వ్యక్తులు ఉల్లంఘించినందు. ప్రజలందరు బాధ్యులనుట అన్యాయం. మద్యనిషేధం తీసివేయడంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని మన్నించలేదు. రద్దు చట్టం అమలుజరిపితే యింతకంటే మేలు కలిగిన ప్రజలకు కీడు కలుగును. కనుక రద్దు చట్టం తీసివేసి మద్యనిషేధాన్ని యిదివరకున్న కఠినంగానూ ఎక్కువ శ్రద్ధతోను అమలు జరుపాలని ప్రభుత్వాన్ని యీ సభవారు కోరుచున్నారు. ప్రజలు దీనికి తప్పక సహాయం చేస్తారని ప్రభుత్వానికి యీ సభవారు నమ్మకంగా చెప్పగలరు"

మలై రత్న సభాపతి మదల్యారు, ఈ. వి. వాడపల్లి, ఎ. రంగనాథ మదల్యారు, సోదరి ఆర్. ఎస్. సుబ్బలక్ష్మిగార్లు తీర్మానం బరబరచుచు మాట్లాడిరి.

కె. కోటిరెడ్డి, కె. వెంకటస్వామినాయుడుగార్లుకూడా సభకు వచ్చిరి.

శ్రీమాన్ ప్రాణాచార్య

ప్రొఫెసరు డి. రంగాచార్యులుగారు ఈరు ఈ నెలఖరున రాజకోటయందు జరుగు అఖిలభారత ఆయుర్వేద మహాసభలో జరుగు ద్రవ్యగుణ సంభాషణ పరిమత్సభాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. గత 25 సంవత్సరములలో యిట్టి పదవికి ఎన్నుకొనబడిన ఆంధ్రులలో వీరే ప్రథములు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసెంబరు 27:— 1-0 గం.

పవరను 1-కి	(టోడు ధర)	49-2-0
పవరను 1-కి	(చిల్లర ధర)	49-4-0
పెట్లా బంగారు	(తులం)	71-0-0
గోల్డు మూసా తు 1-కి		70-6-0
సీమ వెండి తులము 100-కి	(కిలో)	114-8-0
వెండి తులం 1-కి		1-2-9

స్వదేశీ మిల్లు నూలు

జపాను పట్టుతలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై
64/కి నిప్పాక్ సులవరకం	38-0-0
సుందరమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	16-2-0
40 నెం. (5పౌనుకట్ట) బూడిదరంగు	11-12-0
50 నెం (5పౌనులు) బూడిదరంగు	21-8-0
80 నెం (5 పౌనులు)	31-0-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కంటోనియా (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంటోనియా (10 పౌ॥ కట్ట)	15-12-0
30 నెం కామధేను (10 పౌ)	22-4-6
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	22-10-0
60 నెం యస్. కొ. కారి(1 వ రకం)	21-14-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	32-12-0
80 నెం.	30-4-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
28 నెం (10 పౌ)	,,
30 నెం ,,	19-10-0
32 నెం ,,	19-14-0

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"

నార్తుబీచిరోడ్ - మద్రాసు.

లోకలు ఆఫీసులు:

ఎస్ప్లనేడ్, మౌంటురోడ్డు, బ్రిడ్జిరోడ్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురుసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతి పొందిన మూలధనము	రు.	ఒకకోటి
ఇస్యూచేయబడి, చందావేయబడిన మూలధనం	రు.	60,00,000
చెల్లించిన మూలధనము (1-11-43)	రు.	28,80,000
రిజర్వు ఫండు	రు.	29,00,000

మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు. 5/- లమండి పైగా తీసికొనబడును. దిన వారీ నిలవమీద వడ్డీ సాలుకు 2½% చొప్పున యివ్వబడును.

ఎన్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.

నిగ్రహశక్తికలవారికి మాత్రమే ఔషధము పంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు: అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు.

ప్రతిదీ చాలకాలం మన్నేటట్లు చేయండి భవిష్యత్తుకై నిల్వచేయండి

యుద్ధకాలంలో వస్తువులను కొనడంవల్ల మీ డబ్బుకు తగిన విలువరాదు. మీ గుర్తులు, ఇంకా అన్ని వస్తువులు చాలకాలం మన్నేటట్లు చేసుకొనండి. మీరు నేడుకొనే ప్రతివస్తువూదాని అసలు విలువకన్నా ఎక్కువ ధరకు మీకు గిట్టుతున్నది. మీరు విలాసాలన్నీ మానుకొనండి. అవసరమయిన వాటికే ఖర్చుపెట్టి, ధరలు మామూలుకు వచ్చినప్పుడు ఖర్చు పెట్టుకోడానికి ప్రతి అణాపొడ పెట్టండి.

భద్రంగా మూడ పెట్టండి మీరు నిల్వచేసిన డబ్బు భద్రంగా ఉంచేటట్లు చూడండి. మీరు మీడబ్బును బంగారు, వెండి, నగలు, భూమి, కట్టడాలు, వస్తువులలోకి మార్చినట్లయితే, మళ్లీ మామూలు ధరలు వచ్చినప్పుడు మీరు పెడబెట్టిన దాని విలువలో చాలా భాగం నశించిపోవచ్చు. తెలివిగలిగి, మీ డబ్బును భద్రంగా కోఆపరేటివ్ సొసైటీలోగాని, ఇన్సూరెన్సు పాలసీ మీదగాని, బ్యాంకు సేవింగ్సు అక్కౌంటులోగాని, పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులోగాని వేయండి. అన్నిటికన్నా ఉత్తమం ప్రభుత్వ బుకాబుమీద, సేవింగ్సు సర్టిఫికేట్లమీద వెచ్చించండి.



దేశీయ యుద్ధదళం వారి దేశీయ విజ్ఞప్తి

C.P.U.—298 TU.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty Street, Madras